ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 11, ఏప్రిల్ 2026 16 పేజీలు



# దేశానికి మూలం.. ఆదివాసులమే

- ఆదివాసి సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కోయ ఇలవేల్పుల చరిత్ర గ్రంథావిష్కరణగా గిరిజన సంప్రదాయాలకు... సీతక్క
- ఐటిడిఏ పీవో రాహుల్ సేవలు ప్రశంసనీయం
- ఆదివాసి వికాసరత్న బిరుదుతో పీవోకు ఘన సత్కారం
- గిరిజన మ్యూజియం అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు
- గిరిజన విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు - ఐటిడిఏ పీవో
- భద్రగిరి మార్క్ ద్వారా గిరిజన రైతులకు లాభాలు
- ఆదివాసి చరిత్రను భవిష్యత్ తరాలకు అందిద్దాం - నేతల పిలుపు


మంత్రి సీతక్క


2వ పేజీలో...

భద్రాచలం, ప్రభాతవార్త

దేశానికి మూలవాసులు ఆదివాసులేనని, వారి ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానాలను రాబోయే తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం, కోయ ఇలవేల్పుల చరిత్ర గ్రంథావిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా ఘన స్వాగతం పలికిన అనంతరం చిన్నారులతో కలిసి సాంప్రదాయ నృత్యాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి, ఆచారాలు మన పూర్వీకుల నుండి వచ్చిన అమూల్య సంపద అని అన్నారు. వాటిని సంరక్షించడం ద్వారా దేశానికి

# అరుణపతాక వారసత్వానికి అరుదైన గౌరవం

- సొసైటీ పీఠంపై "బండి" ?
- నారాయణపురానికి నామినేటెడ్ పదవి
- సుదీర్ఘ ప్రజాసేవలో చెన్నారెడ్డి
- ప్రభుత్వ పాలసీ ప్రకటన తర్వాతే అంతా
- ఎన్నిక అనివార్యమైనా ఇదే అభ్యర్థిత్వం
- అశ్వారావుపేటకు కేదార్‌నాథ్


2వ పేజీలో...

అశ్వారావుపేట/ప్రభాతవార్త

ఒకవేళ రాష్ట్రంలో సహకారసంఘ ప్రతినిధుల ఎంపిక నామినేటెడ్ పద్ధతిన జరిగే పరిస్థితే ఉంటే.., మండలంలోని నారాయణపురం సహకార అధ్యక్ష పదవి బండి. చెన్నారెడ్డి కి దాదాపు ఖరారైనట్లేనని పార్టీ వర్గాల నుంచి అత్యంత కీలక సమాచారం. ప్రస్తుతం రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు ఎంఎల్ఏ జారె ఆదినారాయణ, సీనియర్ నాయకులు పేట మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జూపల్లి రమేష్ లకు ప్రధాన అనుచరునిగా ఉండటమే కాకుండా., మండల కాంగ్రెస్ పురోగతికోసం అహర్నిశలూ శ్రమిస్తున్నారు. గడచిన గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు, మున్సిపల్ పోరులోనూ చెన్నారెడ్డి తన శక్తియుక్తులు ప్రదర్శించి పార్టీ


2వ పేజీలో...

# ఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- వైద్యం, విద్యలో పేదలకు ప్రభుత్వ పూర్తి భరోసా
- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

ఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి!! అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి,









# దేశానికి మూలం ఆదివాసులమే

### మొదటి పేజీ తరువాయి..

చేకూరుతుందని తెలిపారు. కోయ తెగలోని పూజా విధానాలు, కులదేవతల విశ్వాసాలు, ఇలవేల్పుల పండుగలు వంటి అంశాలను లిఖితరూపంలో తీసుకురావడం గొప్ప విషయం అని కొనియాడారు. ఐటిడిఏ పీవో రాహుల్ ఆధ్వర్యంలో గిరిజన చరిత్ర సేకరణకు చేసిన కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే అధికారులు నిబద్ధతతో పనిచేస్తే ఆదివాసులు వారిని దేవుళ్లుగా భావిస్తారని అన్నారు. గిరిజన సంక్షేమం కోసం విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ గిరిజన సంస్కృతి ప్రత్యేకతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాలక్రమేణా కనుమరుగవుతున్న సంప్రదాయాలను పునరుద్ధరించడంలో ఐటిడిఏ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఐటిడిఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ గిరిజన విద్యాభివృద్ధికి తీసుకున్న చర్యల వల్ల మంచి ఫలితాలు వచ్చాయని, విద్యార్థులు ఐఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ఎంపికవుతున్నారని చెప్పారు. అలాగే గిరిజన రైతుల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు 'భద్రగిరి మార్క్' ఏర్పాటు చేసి మధ్యవర్తుల ప్రభావాన్ని తగ్గించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోయ తెగకు సంబంధించిన ఇలవేల్పుల చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవో రాహుల్‌కు "ఆదివాసి వికాసరత్న" బిరుదు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, అధికారులు, గిరిజన పెద్దలు, వివిధ గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.



# ఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

### మొదటి పేజీ తరువాయి..



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. తొలిత నేలకొండపల్లిలో 34 లక్షలతో చేపట్టిన సింగారెడ్డిపాలెం టి.జి.ఎస్.డబ్ల్యు. ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాల భవన మరమ్మతు, మౌళిక వసతి పనులకు, నాచేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 23 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, నేలకొండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 27 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను, 132 మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఉన్న ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం, ఆరోగ్యానికి పెద్దపీట వేయడమే కాకుండా పేదలకు అండగా ఉండేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల సంక్షేమం కోసం ఎటువంటి రాజీ లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నెలాఖరు లేదా మే మొదటి వారంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని మంత్రి తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు. విద్య, వైద్యానికి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని ఆయన చెప్పారు. రైతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా రైతు భరోసా అమలు, 25 లక్షల మందికి 2 లక్షలవరకు రుణమాఫీ చేశామని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్న బియ్యంకు బోనస్ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. అంతేకాక, వివిధ గ్రామాలలో బాధ్యత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ యం. యర్రయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కమదన ప్రవీణ్ , రాయపూడి రామారావు, బోయిన వేణు, కట్టెకోల నాగార్జున, కొత్తపల్లి త్రివేణి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్ , నెల్లూరి భద్రయ్య, గుండా బ్రహ్మం, నంబూరి రామారావు, పసుపులేటి శ్రీలత, పసుపులేటి ఉపేందర్, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, వాకా శ్రీనాథ్, చెర్రీపోతుల అంజని, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణపతాక వారసత్వానికి అరుదైన గౌరవం

### మొదటి పేజీ తరువాయి..

ఘనవిజయంలో తన వంతు పాత్ర పోషించడంతో అందరి దృష్టి ఆకర్షించారు. వీరిది తొలినుంచీ రాజకీయ నేపథ్యమున్న కుటుంబమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 11.10.1959 తేదీన గ్రామ పంచాయతీ వ్యవస్థ ఏర్పడినప్పుడు గుమ్మడవల్లి కి చెన్నారెడ్డి తండ్రి బండి పుల్లారెడ్డి.., తొలి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయి.., విశేష సేవలందించారు. నిస్వార్థ గుణమే కాకుండా., తన ఆస్థులను సయితం ప్రజాసేవకు సమర్పించుకున్న గొప్ప సేవాతత్పరుడాయన. అంతేకాదు కమ్యూనిస్టు ఉద్యమంలో భూమిలేని 300 కిపైగా నిరుపేద కుటుంబాలకు సాగుభూములు ప్రభుత్వం నుంచి దక్కేలా ఉద్యమించిన "అరుణ పతాకమది". ఆయన మహోన్నతాశయాలను వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెన్నారెడి., రెండు దశాబ్దాల కాలాలకు పైగా తండ్రి దారిలోనే నడుస్తున్నారు. 1994 లో తొలిసారిగా తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయ జీవితమారంభించారు. 2005 లో జరిగిన సహకార ఎన్నికల్లో నారాయణపురం సొసైటీ డైరెక్టర్‌గా ఘన విజయం సాధించి., రైతులకు ఎనలేని సేవలందించారు. వ్యవసాయ రుణాలు, సభ్యత్వ నమోదు, వంటి అనేక అంశాల్లో చేదోడువాదోడుగా ఉన్నారనే మంచి పేరు మూటగట్టుకున్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులతో సత్సంబంధాలున్నాయి. ఏ పార్టీలో ఉన్నా ఎలాటి ప్రతిఫలాన్ని ఆశించకుండా చిత్తశుద్ధితో పనిచేయడం బండి ప్రత్యేకత. నిజాయతీ నిబద్ధత ఆయనకున్న అలంకారాలని అభిమానులే కీర్తిస్తుంటారు. తనంతట తానుగా ఈరోజు దాకా తనకు ఫలానా పదవి కావాలని కోరలేదు. ఇలాంటి అమూల్య అర్హతల ప్రాతిపదకన "బండి చెన్నారెడ్డి" కి అధిష్ఠానం నారాయణపురం సహకార సంఘ అధ్యక్ష పదవి (నామినేటెడ్ అయితే) అందించనున్నట్లు తెలుస్తున్నది. ఏదేని కారణాల చేత ప్రభుత్వ యోచన అమలు కాకపోయినా., ఎన్నిక అనివార్య మైనా ఇదే అభ్యర్థిత్వం కొనసాగుతుందని అంటు న్నారు. దీనిపై ప్రభాతవార్త ఆయన్ను పలుకరించగా పార్టీ నిర్ణయమే శిరోధార్యమ న్నారు. ఇక అశ్వారావుపేట విషయానికొస్తే సీనియర్ నాయకులు రేమళ్ళ కేదార్‌నాథ్ పేరు మాత్రమే బలంగా వినపడుతున్నది. ఈయనా పేట మేజర్ పంచాతీ ఉపసర్పంచ్‌గా పనిచేశారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఈమేరకు అధిష్ఠానం హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. మరి చివరికి ఏమవుతుందో ఆ సమయానికి పార్టీలో ఈక్వేషన్స్ ఎలా మారతాయో చెప్పలేం కదా.

# కొత్తపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కారం

## ప్రమాదకరంగా మారిన చెట్ల తొలగింపు

## విద్యుత్ లైన్ల మరమ్మత్తు పనుల్లో పాల్గొన్న సర్పంచ్ కన్నీరు అరుణ స్వామి

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గ్రామ ప్రజల భద్రతే ధ్యేయంగా కొత్తపల్లి గ్రామపంచాయతీలో విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. గ్రామ పరిధిలోని 3వ వార్డులో విద్యుత్ తీగల కింద ప్రమాదకరంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. చాలా కాలంగా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల వల్ల తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడమే కాకుండా, వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుర్తించిన పంచాయతీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకుంది. చెట్ల తొలగింపుతో పాటు, పాతబడిన విద్యుత్ తీగల స్థానంలో కొత్త లైన్లను ఏర్పాటు చేసే ప్రక్రియను కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నీరు అరుణ స్వామి స్వయంగా పాల్గొని పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఈ మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

మహాముత్తారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం సింగంపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన జాగరి వర్షిని పూర్ణచందర్ యాదవ్ ల వివాహ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో శ్రీను బాబుతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పక్కల సడవలి, సర్పంచ్ బసవయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాతోత్ వంశీ, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు రత్నం సడవలి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముక్కెర రాజమల్లు, నాయకులు ఎల్. శారదా, తిరుపతి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన రత్నం సడవలి

## జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యునిగా రత్నం సడవలి నియామకం

మహాముత్తారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీలో తనకు కీలక బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు రత్నం సడవలి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహాముత్తారం మండలం యామనపల్లి గ్రామానికి చెందిన రత్నం సడవలి (మహాముత్తారం మాజీ ఎంపీపీ భర్త)ను జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను గుర్తించి, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకి, శ్రీను బాబుకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటానని ఈ సందర్భంగా రత్నం సడవలి తెలిపారు.

## నర్సింగ్ ఆఫీసర్ గా మూడు సుజాత నియామకం

**అభినందించిన అధికారులు, ఉద్యోగులు**

**హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు**

**తల్లిదండ్రుల కలను సాకారం చేశా**

**ఆనందోత్సాహంతో వివరాలను వెల్లడించిన మూడు సుజాత**

*కామేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో డిప్యూటేషన్ పై జూనియర్ అసి స్టెంట్ గా పనిచేస్తున్న మూడు సుజాత నర్సింగ్ ఆఫీసర్ గా నియమితులయ్యారు. రోజుకు 12 కష్టపడి చదివి 80 మార్కులు గాను 65.3 శాతం మార్కులు సాధించి ఓపెన్ క్యాటగిరిలో ఆయుష్ డిపార్ట్మెంట్లో నర్సింగ్ ఆఫీసర్ గా సుజాత ఉద్యోగం సా ధించారు.మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం కోటియా నాయక్ తండా కు చెందిన మూడు ధర్మ వాలి దంపతుల కుమార్తె సుజాత 2018లో బిఎస్సి నర్సింగ్ డిగ్రీ పూర్తి చేశారు.డిగ్రీ పూర్తి కాగానే వివా హం జరిగింది.ఆమె భర్త లకావత్ రమేష్ టేకులపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠ శాలలో ఎస్జిటీ ఉపాధ్యాయులుగా పని చేశారు.వారికి ఒక కుమారుడు కలరు. అయితే సుజాత భర్త రమేష్ 2021లో కరోనా బారిన పడి మృతి చెందారు.తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సా హంతో హైదరాబాదులో కోచింగ్ తీసుకొని కష్టపడి చదివి 2024 లో నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కావడం తో పరీక్షకు హాజరై మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.గురువారం విడు



దల చేసిన జాబితాలో సుజాత నర్సింగ్ ఆఫీసర్ గా నియమితులు కావడం జరిగింది.భర్తకు సంబంధించి కారుణ్య నియామకంలో ఏడాది క్రితం కామేపల్లి మండలం పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా నియమితులయ్యారు. ప్రస్తుతం డిప్యూటేషన్ పై ఆమె ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు.పట్టుదల ఉం టే సాధించలేనిది ఈ సమాజంలో ఏది లేదని సుజాత నిరూపించారు.నర్సింగ్ ఉద్యోగం సంపాదించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఇది నా లైఫ్ టైపు అచీవ్మెంట్ అవార్డుగా భావిస్తున్న ట్లు తెలిపారు.తన తండ్రి కన్న కల కూడా అదే అని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.కాగా నర్సింగ్ ఆఫీసర్ గా నియమి తులైన సుజాతను ఎంపీడీవో జీ.రవీంద ర్, ఎం పి ఓ వి వి ఎస్ శాస్త్రి, మండల పరిషత్ సూపరిండెంట్ తన్నీరు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబ శివరావు, పి ఆర్ ఏ ఈ నునావత్ అశోక్,మండల పరిషత్ టైపిస్ట్ కాంత కుమారి,సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు అభి నందించారు.స్వీట్స్ పంపిణీ చేసి శుభా కాంక్షలు తెలిపారు.మండల అధికారులు,ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యా యులు సైతం ఆమె నియామకం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## సంత నిలుపుదల వాయిదా వేయండిఎండోమెంట్ ఈవో

*కారేపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

ఈనెల 12వ తారీకు గ్రామపంచాయతీ సంత నిలుపుదల వాయిదా వేయాలని ఎండోమెంట్ ఈవో కె వేణుగోపాలచార్యులు ఓ ప్రకటనలో తెలిపారు. కారేపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం సంత సంబంధించి నటువంటి గ్రామ పంచాయతీ 15!! చెల్లించాలని లేకపోతే నిలిపివేయుటకు మాకు గతంలో నోటీసులు ఇచ్చి ఉన్నారు వచ్చేవారం అనగా 12 వ తారీకు నాలుగో నెల 2026న సంత నిలుపుదల చేయుటకు ప్రకటన రూపంలో తెలియపరచి ఉన్నారు . మేము మా అధికారులు జిల్లా సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ వరంగల్ జోన్ వారికి సమాచారం ఇచ్చామన్నారు .కలెక్టర్ కు దేవాలయము నడుపుటము మైంటైన్ చేయుట భారముగా ఉన్నది దేవాలయము ఆదాయము తక్కువగా ఉన్నందువలన మినహాయింపు ఇచ్చుటకు గాను వారికి లిఖితపూర్వకంగా తెలిపినటువంటి పత్రము ఇచ్చాము. ఈ సంత విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు నిలిపివేయాలని మీడియా ద్వారా కోరుతున్నట్లు తెలిపారు .

## భార్య హత్య కేసులో జీవిత ఖైదు

*కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శుక్రవారం ఒక భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించారు. కేసు వివరాలిలా ఉన్నాయి... టేకులపల్లి మండలం కొత్త తండాకు చెందిన భానోత్ ఈశ్వర్ 2020 డిసెంబర్ 4న టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తన అక్క గుగ్లోత్ మంగను 16 సంవత్సరాల క్రితం టేకులపల్లి మండలం హనుమతండాకు చెందిన గుగ్లోత్ భాస్కర్‌కు వివాహం చేసారని తెలిపారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివాహం తరువాత భాస్కర్ మద్యానికి అలవాటు పడి భార్యను తరచూ కొట్టడం, దుర్భాషలాడడం, అనుమానించడం వంటి వేధింపులకు గురి చేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. 2020 డిసెంబర్ 2న మంగ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.పోలీసుల దర్యాప్తులో, భాస్కర్ తన సోదరుడు నరేందర్‌తో కలిసి ముందుగా పథకం రచించి, ఇంట్లో ఒంటరిగా ఉన్న తన భార్యను చీరతో గొంతు నులిమి హత్య చేసి, మృతదేహాన్ని ఇల్లందుఖమ్మం రోడ్డులో శాంతినగర్ సమీపంలోని బావిలో పడేసినట్టు తేలింది. ఈ కేసులో నిందితుడు గుగ్లోత్ భాస్కర్ 2020 డిసెంబర్ 13న పోలీసుల ఎదుట లొంగిపోయాడు. నరేందర్ పరారీలో ఉండగా, తరువాత అతనిపై సరైన సాక్ష్యాలు లభించలేదు. కోర్టులో 18 మంది సాక్షులను విచారించిన అనంతరం గుగ్లోత్ భాస్కర్‌పై హత్య నేరం (ఐపీసీ 302) రుజువు కావడంతో జీవిత ఖైదు మరియు ..1000 జరిమానా విధించింది. సాక్ష్యాలను నాశనం చేసిన నేరం (ఐపీసీ 201) కింద 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు ..1000 జరిమానా విధించింది. మొత్తం రూ. 2000 జరిమానా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అయితే, గుగ్లోత్ నరేందర్‌పై నేరం రుజువు కాలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ్మ వాదించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ జి. రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్), పి.సి.ఎల్. వీరలాల్ సహకరించారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య.

*మధిర ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

మధిర రైల్వే స్టేషన్ యార్డ్ సమీపంలో గుర్తుతెలియని రైలు కిందపడి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. రైల్వే అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టే బుల్ గోపాల్ రెడ్డి తెలిపిన



వివరాల మేరకు, బోనకల్ మండలం రాపల్లి గ్రామానికి చెందిన గంగ దేవుళ్ళ ఆశాంత్ (17)గా గుర్తించినట్లు తెలిపారు. సంఘటన స్థలంలో దొరికిన ఆధారాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు హెచ్సీ తెలిపారు. పరీక్షలు సరిగా రాయకపోవడంతో ఫెయిల్ అవుతానన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం రైల్వే ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేయగా, తాను దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని సంఘటనస్థలం నుండి ఆర్కే ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవపంచనామ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

*బూర్గంపహాడ్, ప్రభాత వార్త:*

సెల్ఫోన్ దొంగిలించిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మేడాప్రసాద్ శుక్రవారం లో తెలిపారు. మండల పరిధిలోని మోతే గ్రామపంచాయతీ చింతకుంట గ్రామానికి చెందిన లక్ష ్మయ్య ఇంట్లో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కుక్కునూరు మండలానికి చెందిన కుమ్మరపల్లి రాజేష్ సెల్ ఫోన్ దొంగతనం చేశాడని ఫిర్యాదు చేయడంతో విచారణలో భాగంగా నిందుతుడిని పట్టుకొని నిందుతుడు వద్ద ఉన్న సెల్ ఫోన్ దొంగతనం చేయుటకు వాడిన పల్సర్ బైక్ స్వాధీనం చేసుకుని నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.




## వ్యక్తి ఆత్మహత్య కేసు నమోదు

*దమ్మపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*

గుర్తు తెలియని విషం తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకోగా స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాబడింది. మండలంలోని తాటిమల్లప్పగుంపు గ్రామానికి చెందిన వాడె రాము(30)మద్యానికి బానిస కావడంతో 9వ తేదీన విషం తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ ఖమ్మం వైద్యశాలలో మరణించాడు. మ తుడి తండ్రి రాజులు ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వడదెబ్బకు గుర్రై కూలీ మృతి

*తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన పులి సత్యనారాయణ (56) శుక్రవారం ఉపాధి పనికి వెళ్ళి ఇంటికి తిరిగి వచ్చిన తరువాత గుండెపోటుకు గుర్రై మృతిచెందాడు. సత్యనారాయణకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడి గా ఉండే సత్యనారాయణ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

## కూసుమంచి కెనరా బ్యాంకులో అగ్నిప్రమాదం

*కూసుమంచి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలోని కెనరాబ్యాంకులో శుక్రవారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా బ్యాంకులో మంటలు చెలరేగడంతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. గమనించిన సిబ్బంది అప్రమత్తమై అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందజేయడంతో స్పందించిన సంబంధిత శాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో సిబ్బంది, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## వ్యక్తికి జీవిత ఖైదీ శిక్ష

*టేకులపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*

టేకులపల్లి మండలం హనుమ తండా గ్రామానికి చెందిన గుగులోతు భాస్కర్ తండ్రి బిచ్చ వయసు 30 8 సంవత్సరాలు అను వ్యక్తికి విచారణ పూర్తయి నేరం రోజు అయినందున జీవిత ఖైదు శిక్ష విధించిన కొత్తగూడెం మెజిస్ట్రేట్ దర్యాప్తు నాటి సీఐ బి రాజు చేసి కోర్టులో హాజరు పరిచారు కోర్ట్ కానిస్టేబుల్ ఎల్ వీర లాల్ నేరం రుజువైనందున వ్యక్తికి కోర్టు శిక్ష వేసినట్టు టేకులపల్లి ఎస్సై ఏ రాజేందర్ తెలిపారు

## వడదెబ్బతో కార్మికుడు మృతి..

**కుటుంబానికి సాయం చేయాలని విజ్ఞప్తి.**

*ప్రభాత వార్త,పాల్వంచ టౌన్, ఏప్రిల్ 10:*

తీవ్ర ఎండల ప్రభావంతో వడదెబ్బకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పాల్వంచలో విషాదాన్ని కలిగించింది.పాల్వంచ నవభారత్ ప్రాంతంలోని కేఎస్ఆర్ నగర్‌కు చెందిన బానోత్ భద్రు (57) గురువారం మృతి చెందినట్లు సమాచారం.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం,భద్రు గత రెండు రోజులుగా కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలో సిమెంట్ పనులు చేస్తూ ఉన్నాడు.గత మూడు రోజులుగా పెరిగిన ఎండల కారణంగా వడదెబ్బ తగిలి వాంతులు,విరేచనాలతో అస్వస్థతకు గురయ్యాడు.వెంటనే ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా, ఆసుపత్రి వద్దకు చేరుకునే సరికి మృతి చెందినట్లు తెలిపారు.మృతుడు భద్రుకు ముగ్గురు సంతానం ఉన్నారు.కుటుంబం ఆర్థికంగా బలహీన స్థితిలో ఉండటంతో,వడదెబ్బతో మృతి చెందిన భద్రు కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.

## మాదారంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యేకు వినతి**

*కారేపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

మాదారం పంచాయతీ శివారు గ్రామాల్లో మొక్కజొన్న రైతులకు అందుబాటులో ఉండే విధంగా అధికారులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ రైతులు మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ వినతి పత్రాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు అందజేశారు. ఎమ్మెల్యే మార్కెట్ అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం మాదారం పంచాయతీలో ఇంటర్నల్ డ్రైనేజీ ఏర్పాటుతోపాటు సుఖాలకుంట రహదారి మార్గం ఇతర అంత రహదారులకు సీసీ రోడ్డు మంజూరయ్యేలా మంజూరయ్యేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కిలారి అప్పారావుటిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కె శేషయ్య వి సోమల ఎస్కె ఇబ్రహీం వేములపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు




VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

SITUATION VACANT

★ ప్రముఖ IT Company లో పార్కింగ్ ఏరియాలో పని చేయుటకు గార్డ్స్ కావలెను. జీతం 24400 (ESI PF కలుపుకుని). 12 Shift. Call - 9030111563

(Ro.No.1250)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ముగిసిన మావోయిస్టుల శకం

**- నేటి నుండి మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ**

**- డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటన**

**- ఆయన సమక్షంలో 42 మంది లొంగుబాటు**

**- ఆయుధాలు అప్పగింత**

చర్ల, ఏప్రిల్ 10, ( ప్రభాతవార్త ):

ఆరు దశాబ్దాల మావోయిస్టు ఉద్యమ చరిత్రకు నేటితో తెరపడింది. ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పోరుబాట సాగించిన అన్నల శకం ఇక ముగిసింది. తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా గర్వంగా ప్రకటిస్తున్నానంటు డిజిపి శివధర్ రెడ్డి ప్రకటించి సంచలనం కలిగించారు. శుక్రవారం డిజిపి కార్యాలయంలో వివిధ కేడర్లకు చెందిన 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో పిఎల్ జిప బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు బెటాలియన్ సభ్యుడు దేవన్న గతంలోనే లొంగిపోవడంతో ఆయన నేతృత్వంలో ఉన్న ఏరియా కమిటీ సభ్యులు డివిజన్ కమిటీ సభ్యులు డిపిపి ఎదుట లొంగిపోయారు. దీంతో పార్టీకి తెలంగాణలో కోలుకోలేని దెబ్బ తగిలింది.

**- ఆయుధాల అప్పగింత**




లొంగిపోయిన మావోయిస్టులు తమ వెంట తెచ్చిన సుమారు 40



అత్యాధునిక ఆయుధాలను (ఏకే47, ఐఎన్ఎస్ఏఎస్, ఎస్ఎల్ఆర్ వంటివి) డీజీపీకి అప్పగించారు. లొంగిపోయిన 42 మందిలో 41 మంది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఇటీవల భద్రతా బలగాల కూంబింగ్ తీవ్రతరం కావడంతో, తెలంగాణ సురక్షి తమైన ప్రాంతంగా భావించి తెలంగాణ పోలీసులను ఆశ్రయించినట్లు మావోయిస్టులు తెలిపారు.

**- తెలంగాణ ఇక మావోయిస్టు రహితవరాష్ట్రం**

ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి ఒక చారిత్రాత్మక ప్రకటన చేశారు. ఈ భారీ లొంగుబాటుతో తెలంగాణలో పీఎల్‌జీప బెటాలియన్ పూర్తిస్థాయిలో కనుమరుగైందని ప్రస్తుతం రాష్ట్రంలో క్రియాశీలక మావోయిస్టు కేడర్ ఎవరూ లేరని దీనితో తెలంగాణ ఇప్పుడు పూర్తిస్థాయిలో ఖిమావోయిస్టు రహితఖి రాష్ట్రంగా అవతరించిందని గర్వంగా ప్రకటించారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తక్షణ ఆర్థిక సాయం పునరావాసం కల్పిస్తామని డీజీపీ హామీ ఇచ్చారు. అడవుల్లో ఇంకా మిగిలి ఉన్న వారు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేటి ఇక తెలంగాణ మావోయిస్టు రహితం..






## మై హోమ్ ఇండస్ట్రీస్ వారి మహా సిమెంట్ యాజమాన్య రామప్రీతి

**- భద్రాద్రి దేవస్థానంకు రూ.4 లక్షల విలువగల బారికేట్లు వితరణ**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:




మై హోమ్ ఇండస్ట్రీస్ వారి మహా సిమెంట్ యాజమాన్యం తమ రామ భక్తి ని చాటుకుంది. శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కు రూ.4 లక్షల విలువ గల 25 బారి కేడ్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహా సిమెంట్ స్టేట్ హెడ్ కరుణాకర్ రావు, మార్కెటింగ్ మేనేజర్ సునీల్, రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, మహాసిమెంట్ డీలర్ మరియు 14వ వార్డు మెంబర్ ( భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ) ఇలమల అశోక్ కుమార్ లు కలిసి దేవస్థాన కార్య నిర్వహణ అధికారి కే.దామోదరావును, సహాయ కార్య నిర్వహణ అధికారి శ్రవణ్ కుమార్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ... రామ భక్తిని చాటుకున్న మై హోమ్ ఇండస్ట్రీస్ వారి మహా సిమెంట్ యాజమాన్యంను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇలమల అశోక్ కుమార్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఆదివాసి మహిళకు న్యాయం చేయాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములకపాడు గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఆదివాసి మహిళ తాటి లక్ష్మి కి అధికారులు న్యాయం చేయాలని ఆదివాసి సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో అధికారులకు విజ్ఞప్తి చేశారు దుమ్ముగూడెం మండల అధికారులకు ఆమె సమర్పించిన దరఖాస్తును పరిశీలించి 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఆ మహిళకు న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు ఆమె నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మరియు



హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనిమన్ జన్మదిన సందర్భంగా ప్రపంచ యోగ దినోత్సవం భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్ యోగ అవగాహనా శిబిరం మరియు ఆయుర్వేద, హోమియో మరియు యునాని వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంని అనేక మంది రోగులు సద్వినియోగపరుచుకున్నారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా. తుకారం రాథోడ్, అదనపు జిల్లా అధికారి డా. సైదులు, ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ డా. రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వరరావు, డాక్టర్లు రాజేందర్, లావణ్య, ఉషారాణి, జయ, వెన్నెల, పూజ,,రాజేష్, పారామెడికల్ సిబ్బంది, యోగ బోధకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులతో చర్చలు జరపాల్సిందే

**- పనికి తగిన వేతనం ఇవ్వాలి**

**- మాజీ సర్పంచ్ చందు నాయక్**

సారపాక, ప్రభాతవార్త:

సారపాక ఐటిసి పిఎస్‌పిడిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో ఐటీసీ యాజమాన్యం చర్చలు జరపాల్సిందేనని పనికి తగిన వేతనం అందించాలని సారపాక మాజీ సర్పంచ్ చందు నాయక్ ఐటీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. 16 వ రోజు శుక్రవారం కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహార దీక్షకు మద్దతు గా సారపాక మాజీ సర్పంచ్ ధారావత్ చందు నాయక్, ఐటీసీ బిఆర్ టీయూ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, కొమ్మూరి రవీంద్రనాథ్, బి ఎం ఎస్ జనరల్ సెక్రటరీ పోలినేడి శ్రీనివాసరావు, దీక్ష శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం చేస్తున్న ఈ దీక్షకు తమ పూర్తి మద్దతు ఉంటుందని



పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదు అని ఐటీసీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. సుమారు నాలుగువేల మంది కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారని చాలీచాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 13వ వేతన ఒప్పందంలో చేసిన



వి కొత్తగా 14వ వేతన ఒప్పందంలో కాంట్రాక్టు జెసి కార్మికులతో చర్చించి వారికి న్యాయం చేసే దిశగా గుర్తింపు సంఘాలు ,ఐటిసి యాజమాన్యం చొరవ చూపాలని అన్నారు. అనంతరం ఈ దీక్ష లో పాల్గొన్నా వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష ను విరమింపచేశారు .ఈ కార్యక్రమం లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి ,ఆకినీ సర్వేశ్వర రావు , జెఏసి సభ్యులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# పూల వ్యాపారులకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలి

**- సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి**

**భద్రాచలంక్రైమ్, ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణంలో పూలు అమ్ముకుంటూ జీవిస్తున్న 100 కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి గ్యారెంటీ అవసరం లేకుండా రెండు లక్షల రూపాయల రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలని అదేవిధంగా ఫుట్పాతులపై పూల వ్యాపారం చేసుకుంటున్నవారికి రక్షణ కల్పించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బండారు చందర్రావు భవన్ నందు జరిగిన పూల వర్తక సంఘం జనరల్ బాడీ సమావేశంలో పూల వర్తక సంఘం గౌరవాధ్యక్షులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి మాట్లాడుతూ పూలవ్యాపారం చేసుకునేవారు అది ఒక పచ్చి వ్యాపారం లాంటిదని ఏ రోజు పూలు ఆరోజు




అమ్ముకోకపోతే వాళ్లకి తీవ్ర నష్టం వస్తుందని అన్నారు. పూలు వాడిపోతాయని అవి నిలవ ఉండే వస్తువులు కావన విషయాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్టోరేజ్ ఏర్పాటు కల్పించాలని డిమాండ్ చేశారు. పూల వ్యాపారస్తులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు షూరిటీ లేని రుణ సదుపాయం కల్పించాలని కోరారు. అదేవిధంగా పూల దుకాణాలకు భద్రత కల్పించాలని అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు, నాగేశ్వరరావు ,కార్యదర్శి ఖలీల్, ట్రెజరర్ రమా దేవి, రంగారావు, కృష్ణ, మరియు కమిటీ సభ్యులు కామేశ్వరరావు, సత్తిబాబు, సాయిబాబు, స్వరూప, నాగమణి, ఆంజనేయులు, ఎలీసమ్మ, తదితరులు పాల్గొన్నారు

## చీమలపాడు హెల్త్ సెంటర్కు వాటర్ డిస్పెన్సర్ వితరణ

కారేపల్లి,ఏప్రిల్ 10 ప్రభాత వార్త

సింగరేణి మండల పరిధిలోని చీమలపాడులో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(హెల్త్ సబ్ సెంటర్)కు బాజుమల్లాయిగూడెంనకు సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ) పోతుల శ్రీధర్ తన తాతయ్య పోతుల నారాయణ జ్ఞాపకార్థం ఎలక్ట్రిక్ వాటర్ డిస్పెన్సర్ వితరణగ ఇచ్చారు. సీఐ శ్రీధర్ తండ్రి పోతుల



వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సబ్ సెంటర్ సిబ్బందికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీధర్ మాట్లాడుతూ ఆసుపత్రులలో రోగులు,సందర్శకులు,సిబ్బందికి సురక్షి తమైన త్రాగునీటిని అందించడానికి వాటర్ డిస్పెన్సర్ఎంతగానో ఉపయోగపడుతుందని ఉద్దేశంతో అందజేసినట్లు పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారి అవసరాన్ని బట్టి చల్లని,గోరువెచ్చని,సాధారణ నీటిని అందించే వీలుగా డిస్పెన్సర్ పనిచేస్తుందన్నారు. తాను పుట్టి పెరిగిన స్వగ్రామానికి సామాజిక సేవలో భాగంగా వైద్య సిబ్బంది సూచన మేరకు డిస్పెన్సర్ వితరణగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బంధం జ్యోతిలక్ష్మి మ్మ,ఎంఎల్ హెచ్పి కళ్యాణి,ఏఎన్ఎం ఉష, గ్రామస్తులు దుబ్బాక్కుల శేఖర్,పోతుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన మౌలిక వసతులు

### ఎంఈఓ జయరాజ్

కారేపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించబడుతున్నాయనిమండల విద్యాశాఖ అధికారి జయరాజు అన్నారు.మండల పరిధిలోని బొక్కల తండా ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ విజయ లక్ష్మి మ్మ అధ్యక్షతన



ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఎంఈఓ మాట్లాడుతూ నాణ్యమైన విద్య బోధన ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ఉంటాయని, గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విధంగా గ్రామ సర్పంచ్, పాఠశాల చైర్మన్ తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.రాబోయే విద్య సంవత్సరం 202627 లో 21 రకాల వస్తువులతో విద్యార్థులకు కిట్ ప్రభుత్వం అందిస్తుందని, అదేవిధంగా అల్పాహారం కూడా ఉంటుందని తెలిపారు అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో బొక్కల తండా గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావుకోమట్ల గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శారద లేదు పాఠశాల ఉపాధ్యాయులు వాంకుడోత్ మంగీలాల్ అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రజిని కుమారి,ఉపాధ్యాయులు సుక్రు, ఎమ్మార్సీ సిబ్బంది వాంకుడుత్ మోతిలాల్, భూక్య విజయకుమార్, సి ఆర్ పి పరమేష్, రాములు, గ్రామ పెద్దలు తదితరులుపాల్గొన్నారు

## జాతర పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడ, ఏప్రిల్ 10, ప్రభాత వార్త

మండలం లోని వేలుబెల్లి గ్రామం లో ఈనెల 22,23,24 తేదీల్లో నిర్వహించే పమిడి పడగ రాజు, సడలమ్మ పెద్ద వేల్పు జాతరను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం జాతర పోస్టర్ల ను ఆవిష్కరించారు. అనంతరం తల్పతులు ధనుసరి సారయ్య, రాకేష్ కొమ్ములు, రామయ్య మంకిడి సతీష్, ఆగబోయిన రవి, వడ్డే దారం సమ్మయ్య లు మాట్లాడుతూ 22న మొదటి రోజున ఒక్కపొద్దు గుడి శుభ్ర పరుచుట 23న దుబ్బ పానుపు తెచ్చుట అనంతరం రాత్రి తెల్లవార్లూ జాగర పట్టుట 24న తెల్లవారు సమయం లో హోరానికి వెళ్ళుట దేవుళ్ళకు నైవేద్యం పెట్టి జాతర ముగించటం జరుగుతుందని తెలియజేశారు.

## రజబ్ అలీ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

ప్రజాపక్షపాతి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరజీవి మహమ్మద్ రజబ్ అలీ ఆశయాలను నిరంతరం కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సుజాతనగర్ మాజీ శాసనసభ సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మహమ్మద్ రజబ్ అలీ 30వ వర్ధంతి శుక్రవారం జిల్లా కార్యాలయం శేషగిరి భవన్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రజబ్ అలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రజబ్ అలీ ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సామాన్య జీవితాన్ని గడిపిన గొప్ప నేత అని కొనియాడారు. సాయుధ పోరాట కాలంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత ఆయనకే




దక్కుతుందన్నారు. అసెంబ్లీలో అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి, పేదవర్గాలు, బహుజనుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తుచేశారు. నేటి రాజకీయాల్లో విలువలు పడిపోతున్న తరుణంలో రజబ్ అలీ పాటించిన నైతికత, నిజాయితీ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేయడమే ఆయనకు అర్పించే నివాళి అని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, నాయకులు షాహీన్, అఫ్సర్, వినయ్, మోహన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వేజ్ బోర్డు (జేబీసీసీఐ) ఏర్పాటు కోసం ఆందోళనకు పిలుపు..

కొత్తగూడెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

ఈనెల 9, 10 తేదీలలో ఒడిశా రాష్ట్రంలోని తాల్చేర్-అంగుల్ ప్రాంతాల్లో 113వ అఖిల భారత ఖదాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్-బీఎంఎస్) వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశానికి బీఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్చార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... బొగ్గు పరిశ్రమలో యాజమాన్యం కార్మికుల సమస్యల పట్ల నిరక్ష్య ధోరణి అవలంబిస్తున్నదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కోల్ ఇండియా యాజమాన్యం కార్మికులకు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని. అధికారులకు వేతన సవరణ 01012027 నుండి అమలు చేయాల్సి ఉండగా, దాన్ని నియమావళి విరుద్ధంగా ముందుగానే అమలు చేయడానికి ప్రయత్నించిందని విమర్శించారు. 11వ వేజ్ బోర్డు జేబీసీసీఐ ఒప్పందంలో కార్మికులకు ఏ1 గ్రేడ్లలో వేతనం అధికారుల కంటే ఎక్కువగా ఉందనే కారణంతో వేతన సవరణను అడ్డుకునేందుకు హైకోర్టులో కేసులు వేశారని పేర్కొన్నారు. ఆ ప్రయత్నం విఫలమైన తర్వాత, డిపిఈ మార్గదర్శకాలను సాకుగా చూపిస్తూ ఇతర పబ్లిక్ సెక్టార్ సంస్థలతో అధికారుల జీతాలను పోల్చి, హైకోర్టు ద్వారా ఆర్డర్ పొందినట్లు వివరించారు.అయితే, ఆ కోర్టు ఆదేశాలను కోల్ ఇండియా యాజమాన్యం పూర్తిగా అధ్యయనం చేయకుండా, 2017 నుండి అధికారుల వేతన సవరణను అమలు చేసిన కాలం నుండి పరిగణలోకి తీసుకోవడం వల్ల సుమారు రూ. 3500 కోట్ల అదనపు భారం కోల్ ఇండియాపై పడనున్నదని తెలిపారు. అదే సమయంలో కార్మికుల సంక్షేమ పథకాలు, సెలవులు (ప్లే డే), పబ్లిక్ హాలిడేలు తదితర అంశాల్లో కోతలు విధించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. కార్మికుల వేతన సవరణ సమయంలో కంపెనీ ఆర్థిక పరిస్థితులపై విస్తృతమైన ప్రజెంటేషన్లు ఇస్తున్న యాజమాన్యం, అధికారుల వేతన సవరణ విషయంలో మాత్రం ఏకపక్షంగా ఉదారంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో పలు ముఖ్య తీర్మానాలు చేయబడ్డాయి. ముఖ్యంగా 1.7.2026 కోల్ ఇండియా మరియు సింగరేణి బొగ్గు గని కార్మికులకు 12వ వేతన సవరణ ప్రారంభమవుతుంది.

## పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

రైతుల సంక్షేమమే..కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.
ఏన్కూరు వ్యవసాయ మార్కెట్లో..
తిమ్మరావుపేట గ్రామంలో వడ్ల ధాన్యం
కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
.సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన
ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
.వైరా నియోజకవర్గ శాసనసభ్యులు
మాలోతు రాందాస్ నాయక్.

ఏన్కూరు,ఏప్రిల్ 10, ప్రభాత వార్త :

పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వైరా ని యోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు..తిమ్మారావు పేట గ్రామంలో నందు యాసంగి (రబీ)పంట కొనుగోలులో భాగంగా..మహిళా సంఘాల(ఐకెపి)ద్వారా ఏర్పాటు చేసిన వడ్లుధాన్యం కొనుగోలు కేంద్రాల కాం టాలకు పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి కొనుగోలు కేంద్రాలను మాలోతురాం దాస్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ..రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అ న్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..ప్రజా ప్రభుత్వం రైతులకు ఎల్లప్పు డూ అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.రైతు తన కష్టంతో సంపాదించిన పంటను ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రంలో అమ్ముకోవాలని ఆయన అన్నారు.రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు.గత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తే తరుగు పే రుతో కొంత తగ్గించేదని..అకాల వర్షం వస్తే కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడిసి పోతే వాటికి తక్కువ ధర చెల్లించేది అన్నారు.కానీ ప్రజా పాలనలో రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెస్తే వెంటనే వాటిని తూకం వేసి రసీదు ఇవ్వడం జరుగుతుం దని ఆయన అన్నారు.ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు సకాలంలో అందే విధంగా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు.ప్రభుత్వ ఆ దేశాల మేరకు కొనుగోలు కేంద్రాలలో అధికంగా మహిళా సంఘాలకు భాగ స్వామ్యం కల్పించారన్నారు.గ్రేడ్ ఏరకం ధాన్యానికి క్వింటాకు 2389 రూపా యలు..గ్రేడ్ బి.రకానికి 2369 రూపాయలు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించామని ఆయన అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్య మైన ధాన్యము తీసుకురావాలని ఆయన సూచించారు.రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలుచేస్తుందని అన్నారు.ప్రభుత్వం రైతు ల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఎన్నికల లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం..రైతులు పండించిన సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అ ని ఆయన అన్నారు.రైతులకు ధాన్యం కొనుగోలులో ఏఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు.రైతులు రబీ ధాన్యాన్ని శుభ్రం చేసి ఆరబెట్టి తేమను పరీక్షించుకొని ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని ఆయన కోరారు.ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని..ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.కష్టపడి సాగు చేసిన ధాన్యాన్ని రైతులు దళారులునమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.వేసవి కాలం దృష్ట్యా కొనుగోలు కేంద్రాల రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నీడ..నీటి వసతి తో పాటు..ఓఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు.భారత దే శ చరిత్రలో ఏప్రభుత్వం కూడా రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బి య్యం అందించడం లేదని ఆయన అన్నారు.దేశంలో మొట్ట మొదటి సారిగా తెలంగాణలో పేదలకు పంపిణీని చేస్తున్నామని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల కోసం ఆలోచిస్తుందని..అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈపథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. సన్నబియ్యం పథకం దేశ చరిత్ర లోనే నిలిచిపోతుందని ఆయన అన్నారు.రా ష్ట్రంలోని రైతులకు అన్ని రంగాలలో ఆదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో ఇన్ చార్జి తుమ్మలపల్లి కృష్ణ,ఎంపీఓ జీ వీఎస్ నారా యణ,ఐకెపి ఏపీఎం శ్యామ్ కుమార్,ఎంఈఓ నాగిరెడ్డి,గ్రామ రెవెన్యూ ఆఫీస ర్ శ్రీనివాసరావు,మండల రెవిన్యూ ఆర్ఐ శ్రీనివాసరావు,మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు,ఏఈఓలు బాలకృష్ణ,భవ్యశ్రీ, భాగ్యలహరి,అశోక్,కరుణాకర్,నవ్య పంచాయతీ కార్యదర్శి ధారావత్తు కృష్ణ, సొసైటీ చైర్మన్ శె ట్టిపల్లి వెంకటేశ్వరరావు,ఏఎంసీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్,మండ ల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,ఏ బ్లాక్ అధ్యక్షుడు వేముల కృష్ణ ప్రసాద్,కాంగ్రె స్ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,కొప్పుల ప్రభావతి రె డ్డి,తాళ్లూరి నవీన్,మేడా ధర్మారావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు,గిద్దగిరి సత్యనా రాయణ,మొగిలి నాగరాజు,మాదినేని లెనిన్, కట్టా సత్యనారాయణ,గుగ్గులో తు శోభన్ నాయక్,వీరునాయక్,పూర్ణ కంటి మైసవరావు,ఐకేపీ సిబ్బంది,స ర్పంచులు,ఉపసర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికా రులు, తదితరులు ,పాలుగొన్నారు.

## సీతంపేటలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం..

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 10:**

మండల పరిధిలోని సీతంపేట లోడాక్టర్ జయశ్రీ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించరు ఈ శిబిరంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కంటి సమస్యలకు పరీక్షలు చేయించుకున్నారుశిబిరంలో వైద్యులు వివిధ రకాల కంటి సమస్యలను పరిశీలించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు అలాగే, కంటి సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారాలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి , ఉప సర్పంచ్ జాల రమేష్, దేవస్థాన డైరెక్టర్ వేగ్గళం పాండురంగ చారి, గ్రామ పెద్దలు



పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## గోవిందపురం ఎల్ గ్రామంలో విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన సర్పంచ్ మందా కరుణ

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు సర్పంచ్ మందా కరుణ, చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పాఠశాల దూరంగా ఉన్న పిల్లలకు బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో మొత్తం 777 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని అన్నారు. విద్యార్థులు



బాగా చదివితే సమాజానికి ఉపయోగపడతారని, తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని సూచించారు. ఫౌండేషన్ ద్వారా సైకిలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, పాఠశాల ప్రిన్సిపల్ పిఈటి నారాయణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మధిర ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మంజూరైన రూ.2.10 లక్షల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ బంజారా కాలనీకి చెందిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కౌన్సిలర్ బాణావత్ వెంకటరమణ నాయక్, నాయకులు నిడమనూరు వంశీకృష్ణ షేక్ జహంగీర్, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



## నిధుల కేటాయింపు పట్ల బిజెపి నాయకుల హర్షం

**మధిర ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

మధిర పట్టణంలో నెలకొన్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం సమస్య పరిష్కారం కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 34 కోట్ల రూపాయలను విడుదల చేయడం పట్ల. బిజెపి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ, అమృత్ భరత్ పథకం కింద గతంలో మధిర స్టేషన్ కు రూ. 24కోట్ల కేటాయించటం జరిగింది, కేంద్ర ప్రభుత్వం సేతు బంధన్ అనే పథకం నుండి (సెంట్రల్ రోడ్డు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్)సీఆర్ఐఎఫ్, కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్ )ఆమోదంతో మధిర లో రైల్వే గేట్ దగ్గర అండర్ పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్



నిర్మాణానికి 34 కోట్ల రూపాయలు కేటాయించిన దేశ ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర ప్రభుత్వం నికి మధిర మున్సిపాలిటీలో ప్రజల తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాపట్ల రమేష్, చిలువేరు సాంబశివరావు, మర్సకట్ల స్వర్ణాకర్, మండల నాయకులు, పగిడిపల్లి కాశి , చక్రవర్తుల వరదరాజన్, బొడ్డు రామకృష్ణ, దుగ్గిదేవర మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కరుణ

**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో సుమారు 6 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణాన్ని పనులను శుక్రవారం ప్రారంభించినారు సర్పంచ్ అరుణ . ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు డిప్యూటీ సీఎం సిసి రోడ్డుకు ఆరు లక్షలు మంజూరు చేసినందుకు ఇందిరమ్మ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ వార్డు నెంబర్లు మాజీ సర్పంచులు



తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

**– కేటీపీఎస్ 6వ, 7వ దశ ఆర్టిజన్ కార్మికులను ఆదుకోవాలని**

**ప్రభాతవార్త, పాల్వంచ ఏప్రిల్ 10:**

కేటీపీఎస్ 6వ దశలో పనిచేసిన స్థానిక నిర్మాణ కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో 7వ దశలో ఆర్టిజన్స్‌గా ఉద్యోగాలు ఇస్తామని మానవ హక్కుల కమిషన్ సమక్షంలో హామీ ఇచ్చి, తరువాత ఆ హామీని నిలబెట్టుకోలేదని వారు ఆరోపించారు. ఈ పరిణామాల వల్ల స్థానిక నిర్మాణ కార్మికుల జీవితం దెబ్బతిందని, చాలా మంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయినప్పటికీ తమ హక్కుల సాధన కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కొంతమంది అధికారులు, సంఘ నాయకులు కలిసి లంచాలకు ఆశపడి, అర్హత లేని వారు, స్థానికేతరులు మరియు పనిలో పాల్గొనని వారికి ఉద్యోగాలు




కల్పించారని కార్మికులు విమర్శించారు. నిజంగా పనిచేసిన స్థానిక కార్మికులు అన్యాయం పాలయ్యారని అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కేటీపీఎస్ 6వ దశ నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, ప్రస్తుతం సమ్మెలో ఉన్న అర్హులైన కార్మికులకు వెంటనే ఆర్టిజన్స్ ఉద్యోగాలు ఇవ్వాలని, అలాగే స్థానిక కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించి వారికి కూడా అవకాశాలు కల్పించాలని జెన్కో యాజమాన్యాన్ని కోరారు. ఈ సందర్భంగా"స్థానిక 6వ దశ నిర్మాణ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ జేఏసీ నాయకులు నినాదాలు చేశారు.

## రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి రూ.34 కోట్లు మంజూరు..

**– రాష్ట్ర ప్రభుత్వ వాట విడుదలకు డిప్యూటీ సీఎం ఓకే..**

**– పరిష్కారం దిశగా వీధి వ్యాపారుల అంశం..**

**– పట్టణంలో రహదారుల విస్తరణ పై అధికారుల కు ఆదేశాలు..**

**మధిర ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** సుదీర్ఘకాలంగా మధిర ప్రజలకు హామీగా మిగిలిన రైల్వే అండర్ బ్రిడ్జి (పాస్) నిర్మాణం కు ఎట్టకేలకు మోక్షం లభించింది. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్మెంట్ కింద రూ 34 కోట్లు విడుదల చేసినట్లు అధికారికంగా ఆర్ అండ్ బి అధికారులు వెల్లడించారు. అండర్పాస్ నిర్మాణంతోపాటు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణము ఇతర స్టేషన్ అభివృద్ధి పనుల కింద ఈ నిధులను మంజూరు చేసినట్లు తెలిసింది. కాగా గడిచిన 20 ఏళ్లుగా ఈ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ప్రతిపాదితంశంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఎట్టకేలకు గత ఏడాది మూడో లైన్ నిర్మాణం పనుల సందర్భంగా రైల్వే శాఖ మధిర పట్టణ పరిధిలోని వన్ టౌన్ టూ టౌన్ లను అనుసంధానం చేస్తూ కొనసాగుతున్న బాటను మూసివేసి శాశ్వతంగా గోడ నిర్మాణం చేపట్టే క్రమంలో స్థానిక ప్రజలు సిపిఐ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపట్టిన నిరసన నేపథ్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించి సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారులతో చర్చించడంతో తాత్కాలికంగా ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా దారిని వదలడం ఇదే క్రమంలో అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించి చర్చించడంతో సమస్యకు మోక్షం లభించినట్లు చెప్పవచ్చు. ఈ అంశంపై ఖమ్మం ఎంపీ ఆర్ రఘురాం రెడ్డి కూడా ప్రతిపాదనకు సంబంధించిన అంశాలను రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో బడ్జెట్లో నిధులు కేటాయింపు జరిగినట్లు సమాచారం. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన నిధుల విషయంలో డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించడంతో ఎట్టకేలకు ఈ సమస్యకు పరిష్కారం లభించినట్లు అయింది. ఈ అండర్ పాస్ నిర్మాణం పూర్తయితే మధిర పట్టణంలోని ప్రజలకు రాకపోకలు సులువు కావడంతోపాటు వర్తక వ్యాపార వర్గాలకు మేలు జరగనున్నది. ఎట్టకేలకు ఈ సమస్యకు మోక్షం లభించడంతో అన్ని వర్గాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం గమనార్హం.

### – వీధి వ్యాపారుల సమస్యకు పరిష్కారం..

పట్టణ సుందరీకరణ చర్యలో భాగంగా తొలగించిన వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా 1.75 కోట్లతో దుకాణాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం అనుమతులు మంజూరు చేశారు. పట్టణంలోని ఆర్ అండ్ బి పరిధిలో గల ఆర్ఓబి కింద ఈ నిర్మాణాలను చేపట్టే విధంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసిన సంగతి తెలిసిందే.

### – పట్టణంలో రహదారుల విస్తరణకు ఆదేశాలు..

దినదిన అభివృద్ధి చెందుతున్న మధిర పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు రహదారుల విస్తరణకు ఆర్ఆర్బీ అధికారులు చేసిన విన్నపానికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. గురువారం రాత్రి పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో స్థానిక ప్రజాప్రతినిధులతో మున్సిపాలిటీ పాలకవర్గంతో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో పలు సమస్యలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. సందర్భంగా మధిర మీదుగా కంచికచర్ల నందిగామ నేషనల్ హైవే రహదారులను అనుసంధానం చేస్తూ రోడ్ల నిర్మాణం కు నిధులు మంజూరైన క్రమంలో ఆక్రమణలను తొలగించేందుకు గాను ఆర్ అండ్ బి శాఖ సిద్ధమైంది. అనివార్య కారణాలవల్ల కొంతకాలంగా ఈ అంశం పెండింగ్లో ఉండగా ప్రస్తుతం తప్పని పరిస్థితిలో రహదారి విస్తరణ చేపట్టాల్సిన అవసరం ఉండడంతో అధికారులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు దీనిపై మున్సిపల్ శాఖ తో కలిసి సమన్వయం చేసుకొని అవసరమైన చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచనలు చేశారు. అలాగే మధిర పట్టణాన్ని పర్యావరణ పరిశుభ్రతతో పాటు మౌలిక వసతుల కల్పనతో మోడల్ పట్టణంగా తీర్చి దిద్దాలన్న ఆలోచనలకు కార్యరూపంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మధిర లో మహాప్రస్థానం నిర్మాణంపై కూడా చర్చ జరగడం దానికి సంబంధించి అన్ని వర్గాల ప్రజల నుండి సానుకూల స్పందన మేరకు భవిష్యత్తు కార్యచరణను చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించిన సంగతి తెలిసిందే.

## మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి నీటి వృథా

**ప్రభాతవార్త, పాల్వంచ టౌన్, ఏప్రిల్ 10:** పట్టణంలోని తెలంగాణ నగర్ – శివనగర్ మూల మలుపు వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి భారీగా నీరు వృథా అవుతున్న ఘటన చోటుచేసుకుంది. పైప్‌లైన్ దెబ్బతినడంతో పెద్ద ఎత్తున నీరు రోడ్డు మీదకి పారుతూ స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ లీకేజీ కారణంగా తాగునీటి సరఫరా కూడా ప్రభావితమవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పై నీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఎండ తీవ్రతపై అత్యవసర హెచ్చరికలు..

### - ప్రజలకు జాగ్రత్తలు సూచించిన అధికారులు



**ప్రభాతవార్త, పాల్వంచ టౌన్, ఏప్రిల్ 10, 2026:**
రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశముందని అధికారులు హెచ్చరించారు. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఈ కాలంలో ఉష్ణోగ్రతలు 45 ది నుంచి 55 ది వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావంతో ప్రజలు శ్వాసకోశ సమస్యలు, అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, అలాంటి పరిస్థితుల్లో వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు పెరుగు, మజ్జిగ, నిమ్మరసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు.

**వాహనదారులకు ప్రత్యేక సూచనలు:** అధిక వేడి కారణంగా కార్లలో గ్యాస్ పదార్థాలు, లైటర్లు, కార్బోనేటెడ్ పానీయాలు, సుగంధ ద్రవ్యాలు, బ్యాటరీలు వంటి వస్తువులు ఉంచకూడదని సూచించారు. వాహన కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచడం, ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపకపోవడం, సాయంత్రం సమయంలో మాత్రమే ఇంధనం నింపడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**ఇతర జాగ్రత్తలు:** ఎండల కారణంగా తేళ్లు, పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చని హెచ్చరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్యాస్ సిలిండర్లను ఎండలో ఉంచకూడదని, విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయకూడదని తెలిపారు. అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ వినియోగించడం, ప్రతి 2-3 గంటలకు విశ్రాంతి తీసుకోవడం వంటి సూచనలు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతిని తప్పించుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఈ సూచనలను పాటించాలని, ఇతరులకు కూడా తెలియజేయాలని అధికారులు కోరారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి బదిలీ

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను నల్గొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత కు పర్యవేక్షణ బాధ్యతలు అప్పజెప్పారని హైకోర్టు ఉత్తర్వుల పేర్కొన్నారు. వరంగల్ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి. ప్రేమలత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా రానున్నారు.

## పాల్వంచలో ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సీపీఐ మద్దతు

**ప్రభాతవార్త, పాల్వంచ టౌన్, ఏప్రిల్ 10:**
విద్యుత్ కార్మికులకు రెండు వేర్వేరు సర్వీస్ రూల్స్ అమలు చేయడం అన్యాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. శుక్రవారం కెటిపియస్ కర్మాగారం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిజన్ మరియు కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కొనసాగుతున్న సమ్మెలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధి కోసం కష్టపడుతున్న ఆర్టిజన్ కార్మికులను రెండో శ్రేణి ఉద్యోగులుగా చూడటం బాధాకరమని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో బొగ్గు, బూడిదతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం నిరక్ష ్యం వహించడం తగదని విమర్శించారు. ఆర్టిజన్లకు తక్షణమే ఏపీఎస్‌ఈబీ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2026 వేతన సవరణ అమలు చేయాలని, విద్యార్హతల ఆధారంగా వెంటనే కన్వర్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై యాజమాన్యం కవ్వింపు చర్యలు మానుకుని జేఏసీ



నాయకత్వంతో చర్చలు జరపాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఇప్పటికే ఆర్టిజన్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే సీపీఐ ప్రత్యక్ష పోరాటంలో పాల్గొంటుందని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆర్టిజన్ కార్మికులకు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జేఏసీ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవ మహిళా సాధికార కేంద్రంలో యోగ్యత పత్రాల బహూకరణ

**ప్రభాతవార్త, పాల్వంచ, ఏప్రిల్ 10:**



నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్ ) కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో ట్యాలీ, డీటీపీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు యోగ్యత పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవ లిమిటెడ్ వ్యవస్థాపకులు డా. దేవినేని సుబ్బారావు, అలాగే పాండ పున్నయ్య కుటుంబ సభ్యులు శారద, రాజేశ్వరి, జ్యోష్న, సునీత, పి. రాజేశ్వరి, నీలిమ, జయశ్రీ, రాణి, రమా దేవినేని హాజరయ్యారు. ఈ సందర్భంగా డీటీపీ కోర్సు పూర్తి చేసిన సి. హెచ్. చిద్విలాసిని మాట్లాడుతూ, మహిళా సాధికార కేంద్రం ఉచిత శిక్షణ అందిస్తూ అనేకమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు. తాను ఈ శిక్షణ అనంతరం హెచ్‌ఎఫ్‌సీఎల్ సంస్థలో నెలకు రూ.12,000 వేతనంతో ఉద్యోగం పొందినట్లు చెప్పారు. అతిథుల చేతుల మీదుగా ట్యాలీ, డీటీపీ కోర్సుల యోగ్యత పత్రాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో శ్రీమతి జ్యోష్న మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి నవ సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని సూచించారు. అనంతరం మహిళా సాధికార కేంద్ర ప్రతినిధి ఎమ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, 1975లో ప్రారంభమైన నవభారత్ సంస్థ పరిసర ప్రాంతాల అభివృద్ధికి పలు సేవా కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. నవభారత్ ఉన్నత పాఠశాలలో సుమారు 10,000 మందికి పైగా విద్యార్థులు ఉచిత విద్య పొందారని, 2010 నుంచి 'హెల్త్' కార్యక్రమం ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. నవభారత్ కంటి ఆసుపత్రి ద్వారా 10 లక్షలకు పైగా చికిత్సలు, 55,000 మందికి పైగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించామని, అలాగే 29 గ్రామాల్లో సురక్షిత తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. మహిళా సాధికార కేంద్రం ద్వారా ఇప్పటివరకు 4,600 మందికి పైగా వివిధ కోర్సుల్లో శిక్షణ పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. శ్రీనివాసరావు (సీఎస్ఆర్ మేనేజర్), టి. అరుణ, దివ్య, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.




## చెవి పూర్తిగా వేరైన రోగికి విజయవంతమైన శస్త్రచికిత్స

### - కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నైపుణ్యం





**కొత్తగూడెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఈఎన్ టి విభాగం వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుతూ ఒక క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. చుంచుపల్లి మండలం రామవరం గ్రామానికి చెందిన నిర్మల, తన భర్త రాయమల్లు గురువారం రాత్రి తీవ్రమైన గాయంతో ఆసుపత్రిలో చేరారు. ఆమెకు గ్రేడ్4 ట్రూమాటిక్ అవుల్సిన్ అఫ్ పిన్న (చెవి భాగం పూర్తిగా వేరైపోవడం) అనే అరుదైన, ప్రమాదకర పరిస్థితి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ క్లిష్ట పరిస్థితిని సవాల్‌గా తీసుకున్న ఈఎన్ టి విభాగం వైద్య బృందం అత్యంత జాగ్రత్తగా, నైపుణ్యంతో శస్త్రచికిత్స నిర్వహించి చెవి భాగాన్ని పునఃస్థాపన చేయడంలో విజయాన్ని సాధించింది. శస్త్రచికిత్సకు ముందు, అనంతరం పరిస్థితులు కేసు తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండి, వైద్యుల పర్యవేక్షణలో మెరుగుదల దిశగా ఉంది. ఈ శస్త్రచికిత్సను డాక్టర్ శాంసన్ ఆధ్వర్యంలో ఈఎన్ టి వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఈఎన్ టి ఫ్యాకల్టీ, అనస్థీషియా విభాగం వైద్యులు, ఆపరేషన్ థియేటర్ నర్సింగ్ సిబ్బంది మరియు టెక్నీషియన్‌లు సమిష్టిగా చేసిన కృషి ప్రశంసనీయం. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ విజయవంతమైన శస్త్రచికిత్స మరోసారి రుజువు చేసింది.

## పాల్వంచలో విద్యుత్ సరఫరా అంతరాయం

**ప్రభాతవార్త, పాల్వంచ టౌన్, ఏప్రిల్ 10:**
పాల్వంచ మండల పరిధిలోని 33/11 కేవీ పెద్దమ్మ గుడి జగన్నాథపురం సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్‌లో కొత్త ఏ బి స్విచ్‌లు అమర్చడం, పెయింటింగ్ పనులు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పనుల కారణంగా రేపు అనగా ఏప్రిల్ 11, 2026న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు



వెల్లడించారు. జగన్నాథపురం, సూరారం, పాండురంగాపురం, తావిసేలగుడెం, కేశవాపురం, సీతానగరం మరియు పరిసర గ్రామాల్లో ఈ అంతరాయం ప్రభావం చూపనుంది. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని శాఖకు సహకరించాలని (ఏ డి ఈ )పాల్వంచ విజ్ఞప్తి చేశారు.

# మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్



**ఖమ్మం ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ఏరియాలో భిక్షాటన చేసే వయో వృద్ధుడు శుక్రవారం మృతి చెందాడు. స్థానిక ప్రజలు బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బృందానికి ఫోన్ చేసి సమాచారం అందించారు.ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు ఘటన స్థలానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడగా వారికి అంత్య క్రియలు చేసే ఆర్థిక స్తోమత లేదని చెప్పారు.దీంతో స్పందించిన బాలు, కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు ట్రస్ట్ సొంత ఖర్చులు వెచ్చించి ప్రకాష్ నగర్ చిన్న మున్నేరు వైకుంఠ దామంలో ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. అంత్యయక్రియల కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సీహెచ్. ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, జి.చుక్కయ్య, కె.కాశయ్య, కె.సీతారాములు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.




# జిల్లావ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**
నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు. దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.





# మండుతున్న ఎండలు...

- పస్తులున్నా ఫర్వాలేదు పనికి మాత్రం వెళ్లలేం
- వ్యవసాయంతో పాటు ఉపాధి పనులకు ఎఫెక్ట్
- అసలే కూలీల కొరత, ఆపై ఎండల ప్రభావం
- వలస కూలీల కోసం చర్ల ప్రాంతంలో రైతులు మకాం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతాంగం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:**



ఈ ఏడాది ఎండాకాలం సీజన్ ముందు నుంచే భానుడు భగభగమంటున్నాడు. గత మూడు రోజులుగా సూర్య ప్రతాపానికి జనం మరింత అల్లాడిపోతున్నారు. తెల్లారింది మొదలు సూర్యాస్తమయం వరకు మండే ఎండలు ప్రజలను ఇళ్లకే పరిమితం చేస్తున్నాయి. వాతావరణంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరగడంతో వృద్ధులు, పిల్లలు వేడిని తట్టుకోలేక మరింత ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో సైతం ఉక్క పోత ప్రజలను నిద్ర లేకుండా చేస్తుంది. ఇదిలా ఉండగా మండుతున్న ఎండలు రోజువారీ పనులు చేసుకునే సామాన్యులను భయపెడుతున్నాయి. కూలీ నాలీ చేసుకుని బతుకుతున్న నిరుపేదలు ఎండలకు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. మండలంలో ప్రధానంగా నిరుపేద కుటుంబాలన్నీ వ్యవసాయ కూలీ పనులపైనే ఆధారపడి ఉంటాయి. ప్రతిరోజు కుటుంబ సమేతంగా కూలీ పనులకు వెళుతుంటారు. ఇటువంటి పేద కుటుంబాలు ఇళ్లకే పరిమితం కావాల్సి వస్తుంది. ఈ పరిణామం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి ఆరుగాలం పండించిన పంటను ఇంటికి చేర్చుకోవడానికి సకాలంలో కూలీలు దొరక్క



రైతాంగం ఇబ్బందులు పడుతూ ఉంది. మండలంలో మొత్తం 28,835 ఎకరాల విస్తీర్ణంలో సాగు భూమి ఉంది. ఈ ఏడాది మొక్కజొన్న 3535 ఎకరాలు, మిరప 974 ఎకరాలు, పత్తి 21324 ఎకరాలు మొత్తం 25833 ఎకరాల విస్తీర్ణంలో రైతులు ప్రధాన పంటలను సాగు చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న, మిరప పంటలు కోతకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే మిరప తోటల్లో తొలి విడత కోతలు పూర్తయ్యాయి. ఇదిలా ఉండగా ప్రతి యేటా పత్తి పంట కోతలతో పాటు అమ్మకాలు కూడా ఈ కాలం నాటికి పూర్తవుతాయి. కానీ ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో పత్తి పంట ఆలస్యంగా వచ్చింది. దీంతో మిరప, మొక్కజొన్నతో పాటు మండే ఎండల్లో పొలంలోని పత్తిని తీసి పంటను రైతులు ఇంటికి చేర్చుకోవాల్సి వస్తోంది. స్థానికంగా ఉన్న కూలీలు మొక్కజొన్న, పత్తితీతల పనుల వైపు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. అంటే ఎండతో పాటు మిరప తోటల్లో మిర్చి కాయల ఘాటుకు భయపడి కూలీలు పనులకు వెళ్లడం లేదు. దీనికి తోడు ప్రతి ఏటా ఛత్తీస్గఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వలస కూలీలు వేల సంఖ్యలో మండలానికి వచ్చేవారు. ఈ ఏడాది వలస కూలీల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ కారణంగా మిర్చి రైతులు కూలీల కొరత సమస్యను ఎదుర్కొంటున్నారు. అనంతారం, సూరారం, కాకర్ల వలు గ్రామాలకు చెందిన మిర్చి రైతులు వలస కూలీల కోసం రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని చర్ల, వెంకటాపురం గ్రామాల వైపు వెళ్లారు. కొంతమంది రైతులు వారం, పది రోజులు అక్కడే మకాం వేసి కూలీలను వెతుక్కునే పనిలోపడ్డారు. అసలే కూలీల కొరత మరోవైపు మండుతున్న ఎండలు కారణంగా స్థానికంగా ఉన్న కూలీలు సైతం పనులకు వెళ్ళలేక పోవడంతో రైతాంగం మదన పడుతోంది. ఇంతేగాక ఎండల ప్రభావం ఉపాధి హామీ పనులపై కూడా పడింది. కూలీ పనుల పైనే ఆధారపడి జీవనం సాగించే కుటుంబాల వారి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఉపాధి కూలీల శాతాన్ని పెంచేందుకు యంత్రాంగం ఎన్ని చర్యలు తీసుకున్నా ఉపయోగం లేకుండా పోతుంది. మొత్తం మీద ఒక్కసారిగా ఎండల ప్రభావం అధికం కావడంతో అన్ని వర్గాల ప్రజలు అతలాకుతలం కావాల్సి వస్తోంది.

# నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వేగంగా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**



జిల్లాలో నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, ఎంపిడిఓ లు, తహాశీల్దార్లు, హౌజింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్య సాధనకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫీనిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్లలో 10 ఏప్రిల్ నాటికి 1439 ఇండ్లు, 17 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 24 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 30 ఏప్రిల్ నాటికి మిగిలిన 2973 ఇండ్లు గృహ ప్రవేశాలకు పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 1912 ఇండ్ల నిర్మాణం ఇంకనూ ప్రారంభించలేదని, 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వెలుగుమట్లలో మంజూరు చేసిన 311, వివిధ మండలాల్లో మంజూరు చేసిన 101 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని ఎంపిడిఓ లు, తహాశీల్దార్లు, హౌజింగ్ ఇంజనీర్లు, పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాం ప్రారంభం

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ అలివేలు**



**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:** మండల పరిధిలోని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని గిట్టుబాటు ధరకు ధాన్యం అమ్ముకోవాలని పినపాక గ్రామ సర్పంచ్ అలివేలు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ గిట్టుబాటు ధరలకు విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరమని తెలిపారు .మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రంతో త్వరితగతిన ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.




## బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**- ఎస్ఐ సురేష్**

**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:** ఐపీఎల్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని ఇ బయ్యారం ఎస్ఐ సురేష్ హెచ్చరించారు. ఇ బయ్యారం రక్షకభట కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లడుతూ ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా కొందరు వ్యక్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మార్గాల్లో అక్రమ బెట్టింగ్ నిర్వహించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బెట్టింగ్‌లో పాల్గొనడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత తాత్కాలిక లాభాల కోసం ఇలాంటి చట్టవ్యతిరేక పనుల్లో పాల్గొనకూడదని సూచించారు. ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ఇటువంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టగలమని ఎస్ఐ సురేష్ తెలిపారు. ఐపీఎల్ సీజన్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.



## "అరైవ్ అలైవ్" కార్యక్రమం కార్యాచరణ ప్రణాళికపై సమావేశం





**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో అశ్వాపురం మండల అధికారులు సమావేశమై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు పలు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలలో అవగాహన సదస్సులు, గ్రామాల్లో గ్రామ సభలు, ర్యాలీలు నిర్వహించి ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు చైతన్యం కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సూర్య ప్రకాష్, ఎంపీడీవో ముత్యాలరావు, సిఐ అశోక్ రెడ్డి, ఎంఈఓ వీరస్వామి, మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన, ఎస్సై రాజేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ వాకర్స్ ఆధ్వర్యంలో మైత్రి వెంకటరెడ్డికి సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:** మణుగూరు నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సానికొమ్ము వెంకటరెడ్డి ని ఘనంగా సన్మానించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా నేతాజీ వాకర్స్ మణుగూరు మైత్రి హోండా షోరూం లో శాలువా కప్పి గజ మాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సామ శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామమూర్తి, గౌరవ అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, పుచ్చకాయల శంకర్, తాళ్ళపల్లి యాదగిరి గౌడ్, కటకం సతీష్, కోశాధికారి వడ్డాణం, శంకర్ రెడ్డి, రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, మరెడ్ల శ్రీనివాస రెడ్డి, అమర కిరణ్, వంగా సంతోష్, భద్రు, హతి రాం, కురిమిళ్ల శ్రీనివాస్, అలవాల రాంబాబు, రవీందర్ నాయక్, మరెడ్ల రామిరెడ్డి, షేక్ ముస్కిన్, శ్యామల రామిరెడ్డి, హోండా షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 14 ఏళ్ల బాలికలకు హెచ్ పీ వీ టీకా తప్పనిసరి

**- మండల వైద్యాధికారి రాము**

**చండ్రుగొండ ప్రభాతవార్త:** మహిళల్లో ఎక్కువగా వచ్చే గర్భాశయ సమస్యల నివారణకు 14 ఏండ్ల వయసు వచ్చిన బాలికలకు హెచ్ పీ వీ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి ఈ రాము అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాము మాట్లాడుతూ... బాలికల తల్లిదండ్రులు అపోహలు వీడి గర్భసంచి సర్వైకల్ క్యాన్సర్ నుండి రక్షణ కోసం ముందుకు రావాలని కోరారు. ప్రైవేట్ లో ఐదు వేల రూపాయలు ఖరీదు చేసే ఇంజక్షన్ ఆరోగ్యశాఖ ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. మండల వ్యాప్తంగా 321 మంది బాలికలను హెచ్ పి వీ టీకాకు అర్హులుగా గుర్తించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, పంచాయతీ కార్యదర్శి ఎల్ ప్రశాంత్, సిహెచ్ఓ హరికృష్ణ, సూపర్వైజర్ పూర్ణ రావు, ఫార్మసిస్ట్ లక్ష్మీ, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.



## పోస్టల్ సబ్ ఆఫీస్ ప్రారంభం



**పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:** మండల కేంద్రంలో గురువారం పోస్టల్ సబ్ ఆఫీస్‌ను ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ఐపిఒ రామ్మూర్తి హాజరుకాగా, స్థానిక సర్పంచ్ అలివేలు పోస్టల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో నూతన తాపల శాఖలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యాలయం వలన ప్రజలకు పోస్టల్ సేవలు మరింత చేరువవుతాయని, ముఖ్యంగా వృద్ధులు, రైతులు, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సేవలు, సేవింగ్స్ ఖాతాలు, మనీ ఆర్డర్ వంటి సేవలు సులభంగా అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పినపాక, కరకగూడెం మండలంకు 507117 నుంచి 507113 గా పిన్ కోడ్ మారడం జరిగిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పోస్టల్ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఆస్పత్రి వైద్యుల సేవలు ప్రశంసనీయం

**- ప్రత్యేకంగా ఆస్పత్రి డాక్టర్ గౌరీ ప్రసాద్‌ను అభినందించిన ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 10:** మణుగూరు ప్రభుత్వం ఏరియా ఆస్పత్రిలో అందజేసిన వైద్య సేవలు వ గుర్తింపుగా డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్ విశిష్ట వైద్య సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆరోగ్య సేవల అభివృద్ధి, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఆయన చూపిన కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 10:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని, జరుపుకోవాలని మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపంగి వెంకటరమణ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం జీవితాంతం పోరాడారని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే ప్రజలందరికీ సమాన హక్కులు, గౌరవం లభిస్తున్నాయన్నారు. వారు రచించిన రాజ్యాంగమే నేటి ప్రభుత్వాలకు దిక్సూచి అయిందని, యావత్ ప్రపంచమే గరించదగ్గ అంతటి మహనీయుని జయంతి వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో, గ్రామ గ్రామానా, వాడ వాడనా నిర్వహించాలని, జరుపుకోవాలని ఆయన కోరారు.

# అరైవ్ అలైన్ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలి

**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి**

**- కొత్తగూడెం ఆర్డిఓ డి.మధు**




**చంద్రుగొండ ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు భాగస్వామ్యం అయ్యి విజయవంతం చేయాలని కొత్తగూడెం ఆర్డీవో డి మధు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో అరైవ్ అలైన్ కార్యక్రమం పై అన్ని శాఖల అధికారులతో ఆర్డీవో మధు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అన్ని శాఖల అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... దేశంలో రహదారి ప్రమాదాలు అధికంగా ఉండటం వల్ల మన రాష్ట్రంలో రోజుకు సుమారు 20 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని. ఈ ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. అందులో భాగంగా ముందుగా గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించి. రహదారి భద్రత కమిటీలను వేయాలన్నారు. ఈ కమిటీలో 8 నుంచి 9 మంది సభ్యులు ఉండాలని అందులో కనీసం ముగ్గురు మహిళలు ఉండేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా మండల స్థాయి అధికారులు గ్రామాల్లో తిరిగి ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించి పరిష్కారం చర్యలు చేపట్టాలి. అలాగే అక్కడ ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు చేపట్టి పాఠశాల విద్యార్థులతో హెల్మెట్, సీట్ బెల్టు, పై గ్రామస్తులకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు నేర్పించాలి. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు, అలాగే ఆటో డ్రైవర్లకు, రహదారి భద్రతపై అవగాహన కల్పించి వారి వాహనానికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాగే పశు పశుసంవర్ధక శాఖ వారు రాత్రి సమయాల్లో గేదెలు, ఇతర మూగజీవాలు రోడ్డు ప్రమాదాల గురవుతున్న నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వైద్య సిబ్బంది 108 సిబ్బందికి అత్యవసర సేవలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ఇలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో బయ్యారపు అశోక్, పశు వైద్యాధికారి, డాక్టర్ సంతోష్, మండల వైద్యాధికారి ఈ రాము, ఏఎస్ఐ, మండల పంచాయతీ అధికారి ఖాన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణకు సమిష్టి కృషి అవసరం: సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

**ములకలపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



గ్రామంలో బాలల సంరక్షణ మరియు వారి భవిష్యత్తు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ముకమామిడి గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు. ములకలపల్లిలో గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు గ్రామస్థులు కట్టుబడి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాల నిర్మూలనపై దృష్టి సారిస్తూ, గ్రామంలో అలాంటి ఘటనలు ఎక్కడా చోటుచేసుకోకుండా పెద్దలు జాగ్రత్త వహించాలని అన్నారు. అలాగే బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని, ఒక్క పిల్లవాడూ చదువుకు దూరం కాకూడదని స్పష్టం చేశారు. ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు స్వరూప భవాని, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, ఆశా కార్యకర్త వరలక్ష్మి, వార్డు సభ్యురాలు తనం పావని, సంస్థ ప్రతినిధులు సుజాత, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాదికి శుభాకాంక్షలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 10 :**



అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొంది, కోర్టు నియమించిన అడ్వకేట్ కమిషనర్ చేతుల మీదగా గెలుపు ధృవీకరణ పత్రాన్ని అందుకున్న అమరవాది లక్ష్మీనారాయణను రాష్ట్ర మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్, రాష్ట్ర మహాసభ నాయకులు వనమా విశ్వేశ్వరరావులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు ఆర్సీఓఏ క్లబ్‌లో పూలే జయంతి...



**రుద్రంపూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో మహానీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను 11 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి రుద్రంపూర్ ఆర్సీఓఏ క్లబ్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహాత్మా పూలే సమానత్వ భావన, విద్యా విస్తరణకు చేసిన అపార సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన విశిష్ట పోరాటాన్ని స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెంరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆదర్శంగా నిలిచిన జెడ్ పి ఎస్ ఎస్ పూర్వ విద్యార్థులు...

**రుద్రంపూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



రుద్రంపూర్ జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ 19841985 మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, వారి తల్లి దండ్రులు మరియు గ్రామ పెద్ద లైన పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు,సింగరేణి కంపెనీ సహాయ సహకారాలతో అప్పటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల మార్గ నిర్దేశకత్వంలో 7వ తరగతి వరకు వున్న ఆ పాఠశాలను 10వ తరగతి వరకు హై స్కూల్ గా అప్ గ్రేడ్ చేసారు. ఇందుకోసం అందరు కలసి ఆర్థిక నిధిని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి హైస్కూల్ అవసరాన్ని విన్నవించడం ద్వారా 198485 సంవత్సరం లో జెడ్ పి ఎస్ ఎస్ హై స్కూల్ గా అప్ గ్రేడ్ అయినది. 1984 85 మొదటి బ్యాచ్ ఉత్తమ ఫలితాలు ఇవ్వడం అయినది ఈ బ్యాచ్ లో మెరిట్ స్టూడెంట్ గా ఉన్న శ్రీ లింగాల మల్లయ్య కుమారుడుడైనా భాస్కర్ రాష్ట్ర పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో 26వ ర్యాంకు సాధించి పాఠశాలకు గుర్తింపు తెచ్చినాడు. పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలలో ఉద్యోగములు చేయుచున్నారు. లింగాల భాస్కర్ సింగరేణి బెల్లంపల్లి ఏరియా లో అడిషనల్ మేనేజర్ స్థాయిలో ఉన్నాడు. దురదృష్టవషాత్తు అనారోగ్య కారణములతో ఇంకా సర్వీస్ ఉండగానే ఈనెల 7వ తేదీన మృతిచెందారు. ఈ సందర్భములో బ్యాచ్ మేట్స్ అందరూ కలిసి అతని జ్ఞాపకార్థము వారు చదివిన రుద్రంపూర్ పాఠశాలకు మార్చ్ ఫాస్ట్ బ్యాండ్ పార్టీ పరికరములను, బ్యాండ్ యూనిఫామ్ ను శుక్రవారం అందజేయడం జరిగినది. అనంతరం పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమములో పూర్వ విద్యార్థులు, స్కూల్ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు, స్కూల్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు మరియు భాస్కర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చివరగాఅందరు భాస్కర్ చిత్ర పటానికి నివాళులు నిర్వహించడం ద్వారా కార్యక్రమం ముగిసినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు మాజీ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరావు, రుద్రంపూర్ హెచ్ ఎం బాలాజీ, స్కూల్ స్టాఫ్ లక్ష్మి, కవిత,గ్రామ పెద్దలు ఎండీ రజాక్, యాకయ్య,పూర్వ విద్యార్థులుసలిగంటి శ్రీనివాస్,చిలక రాజయ్య, షమీమ్ సుల్తాన, సుగుణ, త్రివేణి, ఆంజనేయులు, జి. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, రమేష్, సత్తి రెడ్డి, చంద్ర శేఖర్, శాంతికుమార్, నాగరాజు,నీలం వెంకటేశ్వర్లు. భాస్కర్ సతీమణి సరస్వతి,పద్మ,పిల్లలు, ఆమెని, సాయి, గోపి,భాస్కర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# నిర్మాణంలో దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన - ఎంపీడీవో మల్లీశ్వరి

**టేకులపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**




టేకులపల్లి మండలం చుక్కాలబోడు గ్రామంలో స్వచ్ఛభారత్ గ్రామీణ పథకం కింద నిర్మించిన ట్రైన్ ఎండ్ సోక్ పిట్ నిర్మాణాన్ని నిర్మాణం దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన టేకులపల్లి ఎంపీడీవో బైరు మల్లేశ్వరి ఈ కార్యక్రమంలో చుక్కల బోడు సర్పంచ్ రామ ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్ ఈసీ తిరుపతయ్య కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

నేడు (శనివారం) నిర్వహించు జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (శనివారం) ఉదయం గం.900 లకు ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలంకరణ నిర్వహించనున్నట్లు, ఇట్టి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఖమ్మం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్

**ఖమ్మం టౌన్ ఏప్రిల్ 10( ప్రభాతవార్త):**

కెమిస్ట్ సోదర సోదరీమణులకు తెలియజేయునది ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, తెలంగాణ ప్రభుత్వం మరియు ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ జారీ చేసిన ఉత్తర్వు ప్రకారము మన ఖమ్మం పట్టణం అధికారిగా నియమించబడినటువంటి మన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అనిల్ కుమార్ ఆదేశంతో రేపు అనగా ది 11 ఏప్రిల్ 2026 శనివారం ఉదయం మన కెమిస్ట్ భవన్ నుండి 9 గంటలకు మన డి ఐ ఆధ్వర్యంలో అతిపెద్ద ర్యాలీతో మన కెమిస్ట్ భవన్ నుండి పాత ఎల్ఐసి బిల్డింగ్ వరకు జరగబోవు ర్యాలీలో జిల్లాలోని అన్ని యూనిట్ల బాధ్యులు కెమిస్ట్ సోదర సోదరీమణులు అలాగే ఖమ్మం సిటీ అందుగల కెమిస్ట్ సోదర సోదరీమణులు అందరూ తెల్లటి యాప్రాన్ ధరించి తప్పనిసరిగా ర్యాలీలో పాల్గొని తిరిగి ఆఫీసుకు విచ్చేసి ఆఫీసు యందు నిర్వహించబడుతున్న ప్రజలకు మరియు కెమిస్ట్ లకు అవగాహన కార్యక్రమంలో మన ఔషధ తనిఖీ అధికారి వారి ఆధ్వర్యంలో మన ఆఫీసులో వారు ఇచ్చే అమూల్యమైన సందేశమును మీరంతా విచ్చేసి శ్రద్ధగా విని హాజరు పట్టిక యందు సంతకము చేయవలెను ఈ కార్యక్రమంలో జిల్లా మరియు పట్టణంలోని ప్రతి ఒక్క కెమిస్ట్ సోదర సోదరీమణులు అందరూ అత్యవసరంగా భావించి పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## ప్రజాస్వామ్య వాదుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్న కేంద్రం

### సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం తన నిరంకుశత్వంతో ప్రజాస్వామ్యవాదుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, పార్టీ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజులు మండిపడ్డారు. సిపిఐఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి



కామ్రేడ్ పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ కుట్రపూరితంగా 'ఉపా' కేసు నమోదు చేయడాన్ని అశ్వారావుపేట మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా కామ్రేడ్ పోటు రంగారావు భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా రాజ్యాంగ బద్ధంగా, బహిరంగంగా ప్రజా ఉద్యమాలను నడుపు తున్నారని గుర్తు చేశారు. ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిపై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వా మికం అని అన్నారు. రాజ్యాంగ పరిధిలో ఉంటూ ప్రభుత్వాల ఉల్లంఘ నలను ప్రశ్నించడం నేరం ఎలా అవుతుందని నేతలు నిలదీశారు. ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సలైట్ పేరుతో ఉక్కు పాదం మోపటం సరైన పద్ధతి కాదని తక్షణమే ఈ అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక సమావేశం

*దమ్మపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోడ్డు భద్రతపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులు చర్చించారు. రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న చెట్లు, రాళ్లు, ఇతర అడ్డంకులను తొలగించడంతో పాటు గ్రామాల్లో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామంలో గ్రామస్థాయి రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేసి



ప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాముఖ్యత, ట్రాఫిక్ నియమాలపై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాం నరేష్, ఎంపిడిఓ రవీంద్ర రెడ్డి, ఎంఈఓ జగపతయ్య, ఏఈ (పీఆర్) జుంకీలాల్, అశ్వారావుపేట సిఐ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శిక్షణలో నేర్చుకున్న అంశాలు గ్రామపంచాయితీ అభివృద్ధికి దోహదపడాలి

### ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు

*తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*
శిక్షణలో నేర్చుకున్న అంశాలు గ్రామపంచాయితీ అభివృద్ధికి



దోహదపడాలని ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రెండో దఫా గ్రామపంచాయితీ వార్డు సభ్యులు శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా వార్డు సభ్యులకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ అభివృద్ధిలో వార్డు సభ్యులే కీలకం అని, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఎన్నికలు నిర్వహించి, వారికి పంచాయితీ రాజ్ చట్టాలపై అవగాహన పెంపొందించడం కోసం ఐదు రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిందని, ఈ సందర్భంగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామపంచాయితీ పాలకవర్గంలో చేపట్టే పనుల్లో ప్రాధాన్యత ఉండేలా పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, శిక్షకులు పాల్గొన్నారు.

## తల్లాడలో ప్రపంచ హోమియో దినోత్సవం

*తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*
మండల కేంద్రమైన తల్లాడలోని హోమియో ఆసుపత్రిలో ప్రపంచ హోమియో దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ సమేల్ క్రిస్టియన్ జయంతి ను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మండల హోమియో వైద్యాధికారి డాక్టర్ నీలిమ, మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డితో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమియో వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సమేల్ క్రిస్టియన్ ఫెడరిక్ హనుమాన్ దే అని, ఆయన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. రోగులకు యోగా ఆవశ్యకత కూడా ఉందని, యోగాపై ప్రధాన దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వర్లు, యోగా ఇన్స్‌పెక్టర్ షేక్ అహ్మద్, గౌతమి, రాంప్రసాద్, జ్యోతి, జాన్‌బి పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ పరిధిలో గదులకు ఈనెల 15న బహిరంగ వేలంపాట

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ గదులకు ఈనెల 16న బహిరంగ వేలం పాట జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ నాగరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 20262027 ఒక ఏడాది కాలానికి గాను మున్సిపాలిటీ పరిధిలోని డైలీ మార్కెట్, మార్కెట్ గదులు, రోజు వారి సంతకు సంబంధించి ఈ బహిరంగ వేలంపాట జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ధరావత్ సొమ్ము రూ.10వేలు చెల్లించి 16వ తేదీన ఉదయం మున్సిపాలిటీ కాఇార్యలయంలో జరిగే వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.







## పబ్లిక్ ప్రాసిక్యూటర్ గదిని ప్రారంభించిన జడ్జి భవాని

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*
దమ్మపేట కోర్టు ఆవరణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గదిని జడ్జి బి. భవాని ప్రారంభించారు. ప్రాసిక్యూటర్ గదిని ఏర్పాటు చేయడంపై జడ్జి భవాని



హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళి నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్రబాబు, లేడీ రిప్రజెంటిటివ్ టి.అరుణకుమారి, స్పోర్ట్స్ సెక్రటరీ సంజయ్, తామ బాలరాజు, సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు, మారం సతీష్ కుమార్ బాబు, నల్లపు ఉదయ్ కుమార్, ఎస్.కె దర్గా వలి, గద్దల అప్పారావు, గోళ్ళ భవాని శంకర్ యాదవ్, కాలం సంధ్యారాణి, శ్వేత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుంట శ్రీనివాసరావు, కోర్టు కానిస్టేబుల్స్ ప్రశాంత్ ,రాంబాబు, కోర్టు సూపర్నెంట్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*
స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ప్రారంభించారు. గత వారం రోజుల నుండి రైతులు ఆందోళనతో ఉండగా ఎట్టకేలకు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి మాట్లాడుతూ ఏ గ్రేడ్ సన్నరకం క్వింటా రూ. 2,389/-, కామన్ గ్రేడ్ దొడ్డు రకం రూ. 2,369/-ల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్‌లు పెరిక నాగేశ్వరరావు, కటికి కిరణ్‌కుమార్, దగ్గుల రఘుపతిరెడ్డి, గోవిందు శ్రీను, కర్నాటి లక్ష్మారెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, సీఈఓ కె. నాగబాబు, భుక్యా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 13న మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

### సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య

*కామేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రా మంలో ఈనెల 13న ఉదయం 10 గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,సొసైటీ పర్సన్ ఇంచార్జ్ జి.మేరీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి స్తారని కామేపల్లి సొసైటీ కార్యదర్శి జి. నాగయ్య శుక్రవారం తెలిపారు.సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం.

**ఏన్కూరు,తూతక్కలింగన్నపేట గ్రామాలలో రూ. 97.లక్షలతో సీసీరోడ్లు ప్రా రంభం.**

**తూతక్క లింగన్నపేటలో సుమారు 50 లక్షల రూపాయలతో నిర్మించిన నూ తన బ్రిడ్జి ప్రారంభం.**

**గ్రామాలలో..సీఎంఆర్ఎఫ్ చెక్కులు..కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ.**

**వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్**

*ఏన్కూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిం చాలనేదే ప్రభుత్వ లక్ష్యమని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తెలిపారు.ఏన్కూరు గ్రామంలో 50 లక్షలు..తూతక్క లిం గన్నపేట గ్రామంలో 47.లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సీసీ రోడ్లను తూతక్క లింగన్నపేట గ్రామ సమీపంలో సుమారు 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మా లోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ. .గ్రా మాలలో రహదారి సదుపాయాలు మెరుగుపడితే ప్రజల రాకపోకలు సులభ తరం అవుతాయని..అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నా రు.అనంతరం గ్రామాలలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ పండు..కళ్యాణ ల చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారికి ఆయన అందజేశారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహా య నిధి చెక్కులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.తెలంగా ణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణలక్ష్మి ప థకం కింద పెళ్లిళ్లకు ఒక లక్ష 116 రూపాయలను అందించడం జరుగుతుంద ని ఆయన అన్నారు.మహిళలు ఈ కళ్యాణ లక్ష్మి డబ్బులను వృధాచేయకుం డా అవసరానికి వినియోగించుకోవాలని ఆయన కోరారు.పేద మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ల క్ష్యమని ఆయన తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నే రుగా ప్రజల జీవితాలలో మార్పు తీసుకొస్తున్నాయని.. ముఖ్యంగా మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని ఆయన హా మీ ఇచ్చారు.ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయ ము అందుతుందని ఆయన అన్నారు.ముఖ్యంగా మహిళల సంక్షేమానికి ప్ర భుత్వం పెద్ద పీట వేస్తుందని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ల్లో ఉచిత ప్రయాణం..గృహ వినియోగదారులకు200 యూనిట్లు వరకు ఉచి త కరెంటు..తదితర హామీలను ప్రభుత్వ అమలు చేస్తుందని ఆయన పేర్కొ న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అం దేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.నా నియోజకవర్గంలో ఎవ రు కూడా..ఎక్కడ కూడా అధైర్య పడవద్దు అని..ప్రతి ఒక్కరికి న్యాయం జరి గేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేష గిరిరావు,ఎంపీడీవో ఇన్చార్జి తుమ్మలపల్లి కృష్ణ,ఎంపీఓ జీ వీఎస్ నారాయణ, సర్పంచ్ లు కృష్ణ,ప్రవీణ్,మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాసరావు,రెవెన్యూ ఆర్ ఐ శ్రీనివాసరావు,ఆర్డబ్ల్యూఎస్ డిఈ రమేషు,పి.ఆర్.డి ఈ కరుణాకర్ రె డ్డి,పిఆర్ ఏఈ లు అనూష,సూర్యనారాయణ,కాంట్రాక్టర్ వీ రారెడ్డి,సొసైటీ చై ర్మన్ వెంకటేశ్వరరావు,ఏఎంసీ చైర్మన్ గుగ్గు లోతు లచ్చిరాం నాయక్, మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,ఏ బ్లాక్ అధ్యక్షుడు,వేముల కృష్ణ ప్రసాద్,కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,కొప్పుల ప్రభావతి రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరరావు,తాళ్లూరి నవీన్,మేడా ధర్మారావు, మొగిలి నాగరాజు, మాదినేని లెనిన్,గిద్దగిరి సత్యనారాయణ, సీతారాము లు,మైసవరావు,సామే లు వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు ,ఉపసర్పంచులు,పంచాయతీ కా ర్యదర్శులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు,వివిధ శాఖల అ ధికారులు,పాల్గొన్నారు.



# విజయ"లో అవిష్కార్ 2026 జాతీయ సదస్సు వేడుకలు...

## ప్రారంభించిన ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్..

*కొణిజర్ల ఏప్రిల్ 10ప్రభాత వార్త :*

మండల పరిధిలో విజయ ఇంజినీరింగ్ కళాశాలలో"అవిష్కార్ 2026" రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు, సాంస్కృతిక వేడుకలు ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం తొలి రోజు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ హాజరై జ్యోతి ప్రజ్వన చేసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతను పెంపొందించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషి, పట్టుదల అవసరమని విద్యార్థులకు సూచించారు.అనంతరం కళాశాల ఛైర్మన్ పరుపల్లి ఉషాకిరణ్ కుమార్ మాట్లాడుతూ అవిష్కార్ 2౩26 వంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. వైస్ ఛైర్‌పర్సన్ పరుపల్లి విజయ లక్ష్మి విద్యార్థులు అకాడమిక్‌తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. సంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకుని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షి ంచారు.ఇందులో భాగంగా వివిధ సాంకేతిక, సాంస్కృతిక పోటీలలో విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. పోటీల్లో విజేతలకు బహుమ తులను నేడు జరిగే ముగింపు కార్యక్రమంలో అందజేయనున్నారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా , డాక్టర్ పి. హరి ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాప కులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్యమ కారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కు వినతి పత్రం

*ఏన్కూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏన్కూరు మండలానికి చెందిన ఉద్యమ కారులు వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.తెలంగాణరాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి జైలు జీవితం గడిపిన తమకు ప్రభుత్వం ఇ చ్చిన హామీలను ఇప్పటి వరకు కూడా అమలు చేయలేదని ఆయనకు వివరించారు.ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చే పట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా..ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారులు ఎమ్మెల్యేను కోరారు.ఉద్యమ కారులను గుర్తించేందుకు క మిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటి వరకు అమలు కా లేదని ఉద్యమకారులు ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమ స్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యేకు ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు.అలాగే ఉద్యమ కారుల కు 250 గజాల స్థలం..గుర్తింపు కార్డులు వంటి సదుపాయాలు కల్పించాలని ఉద్యమ కారులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గిద్దగి రి సత్యనారాయణ,కొంటు సాంబయ్య,ఇటికాల రాజు,తాళ్లూరి వెంకటప్ప య్య,దేవదాస్,పాల్గొన్నారు.






# పంచాయితీలో నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృత చర్యలు

## భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్

*కారేపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

పంచాయతీలో నీటి ఎద్దడి తలెత్తకుండా పాలకవర్గం విస్తృతమైన చర్యలు చేపట్టిందని భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోతు హిరాలాల్ అన్నారు. భాగ్యనగర్ తండా గ్రామంలో శుక్రవారంవేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని,



గ్రామ ప్రజల దాహర్తి తీర్చడమే లక్ష్యంగా, పాలకవర్గం, పంచాయితీ కార్మికుల సహకారం తో గ్రామం లో ముమ్మారంగా చేతి బోర్ పైప్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పనుల నిర్వహణలో గ్రామ పంచాయితీ మల్టిపర్పస్ కార్మికుల సహకారం మర్చిపోలేదని తెలిపారు, రాజకీయాల కతీతంగా పాలకవర్గం అభివృద్ధి పనులు నిర్వహిస్తుందన్నారు.99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రధానంగా పారిశుధ్య విషయంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకారం అందివ్వాలి అన్నారు. పంచాయితీ శివారు గ్రామాల్లో అంతర్ రహదారులకు సీసీ నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. వార్డుల వారీగా సమస్యలను గుర్తించామని వాటిని దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. రిపేర్ పనుల్లో వార్డ్ సభ్యులు గాంధీ, మల్టీపర్పస్ కార్మికులు నంద, హేంచంద్, రాందాస్, రమేష్, మెకానిక్ వెంకట్రాం ప్రజలు లక్ష్మణ్, జేత్రం, ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు

# ఫ్రీజర్ బాక్స్ కొనుగోలు కు నగదు వితరణ చేసిన గొట్టుపర్తి శివాజీ

*కామేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సంకీర్తన ఆచార్యులు గొట్టుపర్తి శివాజీ తన తల్లిదండ్రులు సీతారామయ్య రంగమ్మ జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ కొను గోలు కొరకు నగదు అందజేశారు.కామే పల్లి ఉమ్మడి పంచాయితీ లో



ఎవరైనా విధి వశాత్తు మరణిస్తే వారి భౌతిక కాయాన్ని భద్రపరిచేందుకు ఫ్రీజర్ బాక్స్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు.గ్రామ అవసరాల దృష్ట్యా శివాజీ ఫ్రీజ ర్ బాక్స్ కొనుగోలు కొరకు 60,000 రూపా యల నగదును గ్రామస్తులకు అందజేశా రు.ఈ సందర్భంగా ఆయన ను గ్రామస్తులు అభినందించారు.త్వరలో కొనుగోలు చేసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో భద్రపరుస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర రామదాసు నాయక్,భూక్య శ్రీను నాయక్, ఎర్ర తిరుపతిరావు,కేశవరెడ్డి, కేశగాని నాగయ్య, కర్లపాటి రాజేంద్రప్రసాద్,మనో జ్ కుమార్,జి.రవి, కోటగిరి రాము తదిత రులు పాల్గొన్నారు.

# పండించిన ప్రతిగింజను కొనుగోలు చేస్తాం..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**అన్నదాతకు రక్షణగా భూ భారతిరైతు**

**భరోసా ఎకరానికి 12వేలు ఇస్తున్నాం**

**చేగోమ్మలో గోదాముల ప్రారంభం**

**కూసుమంచి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) :**

రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. కూసుమంచి మండలంలో శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్ లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత వెంకటాపురం గ్రామంలో దేపంగి శ్రీకాంత్, వీరకుమారి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చేగొమ్మ గ్రామంలో ఒక కోటి 52 లక్షలతో నిర్మించిన 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రైతుల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 20 వేల 670 కోట్లు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేశామని, రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేలు ఇస్తున్నామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. సన్న వడ్లను ఇతర ప్రాంతాలకు పంపకుండా పట్టించి పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, కొన్న వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తున్నదని తెలిపారు. రైతులకు భరోసాగా భూ భారతి..రైతులకు భరోసాగా భూ భారతి తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80 వేల మందికి కొత్త పాసు పుస్తకాలను అందజేశామని, ప్రతి అంగుళాన్ని సర్వే చేసి రైతుల పాసు పుస్తకంలో భూమి సర్వే మ్యాప్ ను ప్రింట్ చేసి భవిష్యత్ లో భూమి పంచాయతీలు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. రైతులు, ఆడబిడ్డలు ఆత్మ గౌరవంతో బతికేలా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు, ప్రతి వర్గాన్ని ప్రభుత్వం ఆదుకుంటూ, భవిష్యత్తులో మరింత అండగా ఉంటుందని తెలిపారు. చేగొమ్మ గ్రామస్తులు కోరిన విధంగా కొండాపురం రోడ్డును రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయిస్తానని తెలిపారు.పంట నిలువ కోసం గోదాముల నిర్మాణంజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిరైతులు పండించిన పంటల నిలువ కోసమే సొసైటీ ఆధ్వర్యంలో



రెండు గోదాములను నిర్మించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. వేరే జిల్లాలపై ఆధారపడకుండా రెండు వేల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ కెపాసిటీ సామర్థ్యం గల గోదాములను రైతులకు అందుబాటులోకి తెచామన్నారు. పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసి, ధాన్యం కొనుగోళ్లు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని చెప్పారు. అనంతరం కూసుమంచి మండలానికి చెందిన 191 మంది లబ్ధిదారులకి మంజూరైన 58 లక్షల 58 వేలు సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, డిసిఓ గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ రాజారావు, వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులకు రెండవరోజూ కొనసాగిన శిక్షణ..

**కూసుమంచి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) :**

చేపల సాగుతో పెంపకందారులు లాభాలు గడించాలని శాస్త్రవేత్తలు సూచించారు. మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు మత్స్య రైతులకు జరుగుతున్న "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు " అను అంశంపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం శుక్రవారం కూడా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, సూర్యాపేట, వనపర్తి, జగిత్యాల జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బి. శ్రీనివాసరావు సూర్యాపేట జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి మాట్లాడుతూ..మత్స్య పరిశోధన స్థానం పాలేరు శాస్త్రవేత్తలు కల్పిస్తున్న బయోఫ్లాక్ ద్వారా చేపల పెంపకం అనే ఈ అధునాతన టెక్నాలజీని మన తెలంగాణ మత్స్య రైతులు, మత్స్యకారులు తప్పకుండా సద్వినియోగ పరుచుకొని అధిక సాంద్రతలో చేపలను పెంచి అధిక ఆదాయాన్ని పొందాలని కోరారు. డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త, అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్‌షాపును తనిఖీ చేసిన జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి

**ప్రభాత వార్త ఖమ్మం రూరల్**

జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి (డీసీఎస్ఓ) చందన్‌కుమార్, జిల్లా సరఫరా బృంద అధికారి (డీటీసీఎస్), ఖమ్మం రూరల్ సంయుక్తంగా శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో ఉన్న రేషన్‌షాపును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా షాపులో ఉండవలసిన రేషన్ బియ్యం నిల్వలతో పోలిస్తే 43.68 క్వింటాళ్ళ రేషన్ బియ్యం తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇది పేదల హక్కులను హరించే తీవ్రమైన నేరంగా పరిగణించబడింది. నిల్వల లోపం నిరూపితమైన నేపథ్యంలో సంబంధిత డీలర్‌పై వెంటనే ఎసెన్షియల్ కమాడిటస్ యాక్ట్ కింద 6ఎ కేసు నమోదు చేయడమైనది. చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నారు. జిల్లాలోని అన్ని రేషన్ షాపు డీలర్లు నిబంధనలకు అనుగుణంగా నిల్వలు సక్రమంగా నిర్వహించాలని, లేనిపక్షంలో కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని డీసీఎస్ఓ చందన్‌కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటువంటి తనిఖీలు జిల్లా అంతటా నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో డి స్ ఓ రాజేందర్, రూరల్ డీటీ విజయ్ బాబు పాల్గొన్నారు






## వార్డు సభ్యులకు ముగిసిన శిక్షణ తరగతులు

**శిక్షకులను అభినందించిన ఎంపీడీఓ రాజారావు**

**కూసుమంచి, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) :**

గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయితీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని కూసుమంచి ఎంపిడిఓ రాజారావు



అన్నారు. మండలంలోని గట్టుసింగారం రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన పలు గ్రామ పంచాయితీల వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం,పారిశుధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై శిక్షకుల ద్వారా సభ్యులకు వివరించినట్లు వెల్లడించారు. ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు. శిక్షకులుగా వ్యవహరించిన పంచాయితీ కార్యదర్శులు కొత్తపల్లి ఉపేందర్, రాజేష్, సాలె ఉపేందర్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ, వార్డు సభ్యులకి శిక్షణా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు గౌరవ వేతనం గా నెలకు రూ.3వేలు ప్రభుత్వం ఇవ్వాలి

**ఎంపీడీవో కు విన్నవించిన వార్డు మెంబర్లు**

**కామేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యు లకు గౌరవ వేతనం గా నెలకు 3 వేల రూపాయలను ప్రభుత్వం ఇవ్వాలని పిం జరమడుగు పంచాయతీ ఉపసర్పంచ్‌వింజం నాగభూషణం, లాల్యా తండా వార్డు సభ్యులు బాదావత్ శ్రీనుతో పాటు మండల పరిధిలోని వార్డు మెంబర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని వార్డు మెంబ ర్లు స్థానిక ఎంపీడీవో జి.రవీందర్ కు శుక్రవారం అందజేశారు.దీంతో ఎంపీడీవో స్పందిస్తూ న్యాయమైన సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపా రు.అనంతరం వింజం నాగభూషణం, బాదావత్ శ్రీను మాట్లాడుతూ మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో 59 శివారు గ్రామాలలో గెలుపొందిన వార్డు సభ్యుల 116 మంది ఉన్నారని వారికి గత నెల రోజుల నుండి మండల కేంద్రమైన కామేపల్లిలో శిక్షణ తరగతులు నిర్వహిం చారని తెలిపారు.అట్టి తరగతులకు స భ్యులు పూర్తిస్థాయిలో హాజరు కాలేకపో యారని తెలిపారు.వార్డు సభ్యులు వ్యవసాయ కూలీ కుటుంబాలు కావడం వల్ల మండల కేంద్రానికి రోజువారీగా రావా లన్న వాళ్ళ ఆర్థిక పరిస్థితులు బాగోలేనం దున వారు ఈ శిక్షణా తరగతులకు హాజ రు కాలేకపోయారని తెలిపారు. శిక్షణకు హాజరైన వార్డు మెంబర్లకు ప్రభుత్వం టీఏ,డీఏలు గా 500 రూపాయల ప్రతి రోజు ఇవ్వాలని,గ్రామస్థాయిలో జరిగే గ్రామ పంచాయతీ సమావేశాలకు ప్రభ్నుత్వ ఏర్పాటు చేసే సభలను జయప్రదం చేసే దాంట్లో గ్రామంలో అభివృద్ధి జరిగే విష యంలో వార్డు సభ్యులు పూర్తిస్థాయిలో సహకరిస్తా ఉంటారని ఈ నేపథ్యంలో వార్డు సభ్యులకు ప్రతి నెల 3000 రూపా యలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈకా ర్యక్రమంలో మండల పరిధిలోని వార్డు మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే 15 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**11,650కు పారదర్శక టెండర్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు**

**డిజిటల్ సాంకేతికతతో అంగన్‌వాడీ సేవల మెరుగుదల**

**అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ చేసిన మంత్రి సీతక్క**



**కొత్తగూడెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆదివాసి సంప్రదాయమైన కొమ్ము నృత్యంతో స్వాగతం పలికిన అనంతరం మంత్రి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను సందర్శించి, అంగన్‌వాడీ సిబ్బంది తయారు చేసిన ఆహార పదార్థాలు, పిల్లలకు అర్థమయ్యే విధంగా రూపొందించిన విద్యా నమూనాలను పరిశీలించారు. అనంతరం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బేటీ బచావో" పథకం కింద ఆడపిల్లల తల్లులకు హిమాలయ కిట్లను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోషకాహార కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ ద్వారా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పిల్లల బరువు, పోషకాహార వివరాలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పారదర్శకత, వేగం పెరుగుతాయని వివరించారు. స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడిందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఓపెన్ టెండర్ విధానంలో కొనుగోలు చేపట్టగా ప్రారంభంలో సుమారు ..14,000 వరకు ధరలు వచ్చినప్పటికీ పలు దఫాల టెండర్ ప్రక్రియ అనంతరం ఒక్కో ఫోన్‌ను ..11,650కు పొందగలిగామని తెలిపారు. ప్రజల డబ్బు ఆదా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మంత్రి సూచించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రితం ..9,000కు ఫోన్లు కొనుగోలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుతం చేపట్టిన పారదర్శక విధానంపై దుష్ప్రచారం జరుగుతోందన్నారు.

ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, భద్రాద్రి కొత్తగూడెం వంటి జిల్లాల్లో అంగన్‌వాడీలలో బ్రేక్‌ఫాస్ట్ పథకాలను పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి 12 వేల భవనాలు మంజూరు చేయడం, మినీ కేంద్రాల అప్‌గ్రేడేషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఇప్పటివరకు సుమారు ..8 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. జీవో విడుదలకు ముందే రిటైర్ అయిన వారికి కూడా ఈ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వేతనాల పెంపు అంశాన్ని పరిశీలిస్తున్నామని, త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. అదేవిధంగా సుమారు 15 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్లకు కేంద్ర ప్రభుత్వం కేవలం ..2,800 మాత్రమే అందిస్తోందని, మిగతా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. జీతభత్యాల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో 275 మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో నిపుణులు, అంగన్‌వాడీ టీచర్లతో కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి చర్యలపై మేధోమథనం నిర్వహిస్తామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లా, బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి సేవలు అందించాలని సూచించారు.

ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... అంగన్‌వాడీ సిబ్బందికి స్మార్ట్‌ఫోన్‌లు అందించడం ద్వారా సేవల సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను ఆధునికీకరించడంలో ఈ కార్యక్రమం కీలకమని, కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ... అంగన్‌వాడీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కీలకమని పేర్కొన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో ఆధునిక సౌకర్యాలతో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చామని, చెంద్రుగొండ మండలం మద్దుకూరు కేరళ తరహాలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అన్ని కేంద్రాలకు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుల విస్తరణతో సేవలు మరింత విస్తరించాయని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందికి జీతభత్యాలు పెంపు, సంక్షేమ చర్యలు మరింత విస్తరించాలని మంత్రిని కోరారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో 1954 అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ చేయడం ద్వారా ఐసీడీఎస్ సేవలు మరింత సమర్థవంతంగా అమలు అవుతాయని తెలిపారు. డేటా సేకరణ, నివేదికల పంపిణీ, లబ్ధిదారుల వివరాల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు. జిల్లాలో మొత్తం 2061 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు.197 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. పిల్లల వివరాల నమోదు, పోషకాహారం పంపిణీ వంటి కార్యక్రమాల్లో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి ృ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, జిల్లా అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి బదిలీ

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను నల్గొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత కు పర్యవేక్షణ బాధ్యతలు అప్పజెప్పారని హైకోర్టు ఉత్తర్వుల పేర్కొన్నారు. వరంగల్ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి. ప్రేమలత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా రానున్నారు.

## మిల్లెట్స్ వంటకాలు అందుబాటులోకి తేవాలి

**నాణ్యమైన, తాజా ఆహార పదార్థాలనే విక్రయించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. క్యాంటీన్ ద్వారా తయారవుతున్న ఆహార పదార్థాల వివరాలను నిర్వహణ సిబ్బందిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, కార్యాలయాలకు విచ్చేసే ఉద్యోగులు, ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సిరిధాన్యాలు (మిల్లెట్స్)తో తయారుచేసిన ఇడ్లీ, దోశ వంటి ఆరోగ్యకరమైన వంటకాలను క్యాంటీన్‌లో అందుబాటులోకి తేవాలని సూచించారు. క్యాంటీన్ నిర్వహణ విధానంపై వివరాలు సేకరించి, ఎన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో నాణ్యమైన, తాజా ఆహార పదార్థాలనే విక్రయించాలని, శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ పర్యటన సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను రుచి చూసి, మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీనోటీసు బోర్డుపై యువతి యువకుల మెరిట్ జాబితా

**సత్తుపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

సత్తుపల్లిమున్సిపాలిటీ పరిధిలోనిషెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతీ యువకులు స్వయం ఉపాధి పొందుటకు, ఎస్సీ కార్పొరేషన్( 2025 26) యూనిట్ల కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అట్టి దరఖాస్తుదారులలో రవాణా రంగం నకు సంబంధించి ఈవి రెండు చక్రాల వాహనాలు ఈవి మూడు చక్రాల వాహనాలు కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల మెరిట్ లిస్టును మున్సిపల్ కార్యాలయము సత్తుపల్లి నందు ప్రదర్శించడం జరిగింది అని మున్సిపల్ కమిషనర్ కే నరసింహా శుక్రవారం పత్రికలకు తెలిపారు. కావున దరఖాస్తుదారులు అట్టి లిస్టులను ఒకసారి పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరములు ఉన్నచో సోమవారం 13వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు ఈ కార్యాలయమునకు తెలియజేయవలసినదిగా కమిషనర్ కోరుతున్నారు.

